neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, | 05 శనివారం సెప్టెంబర్ 2026 | సంపుటి : 22 సంచిక :287 | పేజీలు 12 | వెల : 5/-

## సరికొత్తగా హస్త కళలు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహణ
- రూ.1.35 కోట్లు విడుదల చేసిన కేంద్రం

నీలగిరి వార్త

మారుతున్న అభిరుచులు, హస్త కళలకు డిజైన్ల తయారీలో శిక్షణా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాయి. ఇందుకోసం కేంద్రరులను గుర్తించి మారుతున్న అభిరుచులకు అనుగుణంగా శిక్షణ ఇవ్వాలందులో భాగంగా మొదటి విడతగా రూ. 1.01 కోటి నిధులు మంజూర య్యా యన్నారు. రాష్ట్రంలో ఆయా క్లస్టర్లలో ఉన్న హస్త కళాకారులకు రెండు విధాలుగా శిక్షణివ్వనున్నట్లు వెల్లడించారు.

## రేవంత్ రెడ్డిని ఆపకపోతే మీరు ఇంట్లో కూర్చోవాల్సిందే

- బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు నేను ముందే చెప్పాను..
- ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, సెప్టెంబర్4 నీలగిరి వార్త .



“కేసీఆర్‌కు ముందే చెప్పాను. రేవంత్ రెడ్డిని ఆపకపోతే మీరు ఇంట్లో కూర్చో వాల్సిందే” అని ఎంఐఎం నేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం సైదాబాద్ బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తాము గతంలో బీఆర్ ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చామని, అది నిజం అన్నారు. కానీ తాను పదే పదే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కూడా చెబుతూనే ఉండేవాడినన్నారు. .

## భారత్ మమ్మల్ని ముందే హెచ్చరించింది...

- రాజకీయ ఒత్తిడికీ గురయ్యే పరిస్థితి వచ్చింది
- బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్4 నీలగిరి వార్త .



చైనాపై ఎక్కువగా ఆధారపడిన యూరప్.. ఇప్పుడు దాని ప్రభావాలను ఎదుర్కొంటోందని బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ అన్నారు. ఈ విషయంలో భారత్ మమ్మల్ని ఎప్పుడో హెచ్చరించిందని, అప్పట్లో తాము పట్టించుకోలేదని ఆయన అంగీకరించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత్‌కి వచ్చిన బార్ట్ డి వెవర్..

## సీఎం సెక్యూరిటీ సమాచారం లీక్...

- కేసు నమోదు చేసిన సైబర్‌క్రైమ్ పోలీసులు

హైదరాబాద్, సెప్టెంబర్4 నీలగిరి వార్త .



సాధారణంగా ముఖ్యమంత్రులకు భద్రత చాలా కట్టుదిట్టంగా ఉంటుంది. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటించిన సమయంలో బందోబస్తుకు సంబంధించిన అత్యంత రహస్య వివరాలను సోషల్ మీడియాలో బహిర్గతం చేసిన ఘటనలో కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ భద్రతా వివరాలను పోస్ట్ చేసినందుకుగానూ తెలుగు స్క్రైబ్ ఎక్స్ ఖాతా నిర్వాహకులపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.



## కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు లేదు..

- తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, సెప్టెంబర్4 నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీలో ఎక్కడా వర్గపోరు లేదని, నాయకులంతా ఏకతాటిపై నిలిచి పార్టీ బలోపేతంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలంగాణ మంత్రి వివేక్ వెంకట స్వామి స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అనంతరం మీడి యాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాదరణ పొందిందని వెల్లడించారు.

...మిగతా 2 లో...

# కేబినెట్‌లోకి రాములమ్మ..!?

### మంత్రి పదవి కోసం హైకమాండ్‌తో చర్చలు సుముఖంగా ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం!

హైదరాబాద్, సెప్టెంబర్4 నీలగిరి వార్త

తెలంగాణ రాజకీయాల్లో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన నేపథ్యంలో ఆమె స్థానంలో మరో మహిళా నేతను కేబినెట్‌లోకి తీసుకునే అవకాశంపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సినీ నటి విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. ఆమె మంత్రి పదవి కోసం హైకమాండ్‌తో చర్చలు జరుపుతున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో సీతక్క ఒక్కరే మహిళా మంత్రిగా ఉన్నారు.





## సురేఖను తెలంగాణ భవన్ గేటు కూడా తాకనివ్వం

- రాజగోపాల్‌రెడ్డిని కూడా బీఆర్ఎస్‌లోకి తీసుకోం
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, సెప్టెంబర్4నీలగిరి వార్త

మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఆమె బీఆర్ఎస్ లో చేరుతారని ఓవైపు, బీజేపీలో చేరుతారని మరోవైపు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరవచ్చనే ప్రచా రాన్ని ఆయన తీవ్రంగా ఖండి ంచారు. కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి రానిచ్చే ప్రసక్తే లేదని, ఆమెను ఆఖరికి తెలంగాణ భవన్ గేటును కూడా తాకనివ్వబోమని తేల్చిచెప్పారు.

...మిగతా 2 లో...



## కొండా సురేఖను తొలగించారు..

### పొంగులేటి సంగతి ఏమిటి?: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్3నీలగిరి వార్త

తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్ నియోజకవర్గంలోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితాలోని పేదల భూములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమస్యలపై ప్రశ్నిస్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవమానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

## సోషల్ మీడియా పోస్టులతో మాకు సంబంధం లేదు

### సోషల్ మీడియా వేదికలపై కొండా సురేఖ ఆగ్రహం

హైదరాబాద్, సెప్టెంబర్4నీలగిరి వార్త

తెలంగాణ కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కొండా సురేఖ, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తన కుటుంబానికి సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె ‘ఎక్స్’ వేదికగా స్పష్టం చేశారు. “త్వరలో బిగ్ అప్‌డేట్”, “నిరీక్షణకు తెరపడనుంది” వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు. మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం పొందిన తర్వాతే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లతో సహా రాష్ట్ర నాయకత్వంతో అధిష్ఠానం జరిపిన సంప్రదింపుల తర్వాత ఈ చర్యలు తీసుకున్నారు. గత నెలలో వరంగల్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేశారు. సీఎం కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికే ఓటు వేయాలని సీఎం పిలుపునివ్వడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకాశ్ రెడ్డి బరిలో ఉన్నా, తాను పరకాల నుంచి పోటీ చేస్తానని సుస్మిత ప్రకటించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ సంఘం సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయలేరని సురేఖ ఇచ్చిన సమాధానంపై పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. క్రమశిక్షణ సంఘం ఆమెపై కఠిన చర్యలకు సిఫార్సు చేసింది. కాగా, కేబినెట్ నుంచి తనను తొలగించడాన్ని కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని ఆమె ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఈ కుట్ర వెనుక ఉన్నారని విమర్శించారు. అయితే, తాను, తన భర్త కొండా మురళి కాంగ్రెస్ పార్టీని వీడబోమని ఆమె స్పష్టం చేశారు. బీజేపీలో చేరడం లేదా కొత్త పార్టీ పెట్టడం వంటి ప్రచారాన్ని తోసిపుచ్చుతూ “నేను ఎక్కడికీ వెళ్లడం లేదు” అని స్పష్టం చేశారు.

# మద్దిరాల మండల కేంద్రం మద్దిరాలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజా పాలనలో ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది**

**పచ్చిపాల వెంకన్న యాదవ్**

మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 5

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగినది మద్దిరాల మండల కేంద్రం మద్దిరాలలో శుక్రవారం తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామేలు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పచ్చిపాల వెంకన్న యాదవ్ మరియు మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో 1 షాపు డీలర్ గూడ వెంకటరెడ్డి 2 వ షాప్ డీలర్ రాంపాక పద్మ ల సమక్షంలో ఘనంగా నిర్వహించారు అనంతరం అధ్యక్షులు పచ్చిపాల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకులు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు ప్రజల అవసరాలను గుర్తించి పేద మరియు అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాల అందించడమే ప్రజా పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని నాయకులు తెలిపారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ డైరెక్టర్ మట్టిపల్లి లింగయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దండెం పల్లి ఉమేష్ ఉపసర్పంచ్ కసనబోయిన లింగమ్మ లింగయ్య యాదవ్ వార్డ్ మెంబర్లు భాష బోయిన నాగయ్య రాంపాక మంజుల రవి కసనబోయిన శిరీష శేఖర్ లు లబ్ధిదారులు దండెం పల్లి లక్ష్మమ్మ పంతంగి పద్మ మేడుదుల అనిల్ మేరుదుల సాయి పగిండ్ల మల్లయ్య గణేష్ రాంపాక పద్మ తునికి శ్రీనివాస్ గౌడ్ కాసోజు రాఘవరాజ్ లకు స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ చేశారు.




# మద్దిరాల మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుని ఎన్నిక

**అధ్యక్షునిగా కొడిశాల లింగయ్య**

మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 5

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుని ఎన్నిక నిర్వహించడం జరిగినది మద్దిరాల మండల కేంద్రంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మద్దిరాల మండలం ఎన్నిక మండల ఇన్చార్జి బచ్చలకూర ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ మరియు కోయించార్జ్ బొడ్డు కుటుంబరావు ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరు సోమన్న మాదిగ తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పాల్వాయి బాలయ్య మాదిగ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి రాజు మాదిగ ల ఆధ్వర్యంలో మరియు 12 గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగినది ఉపాధ్యక్షులుగా మీసాల ఉపేందర్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా గోల్కొండ మల్లేష్ మాదిగ ఎన్నుకున్నట్లు బాలయ్య మాదిగ తెలిపారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొడిశాల లింగయ్య మాదిగ మాట్లాడుతూ నాకు సహకరించిన ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నా కుటుంబ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా ను నాకు దక్కిన ఈ అవకాశాన్ని సీ నియర్ నాయకుల సలహాలు సూచనల ప్రకారం తూచా తప్పకుండా శిరసా వహిస్తూ నీనా అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరినీ కలుపుకొని ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తానని అన్నారు.



# విజయరాఘవాపురం గ్రామంలో వనభోజనాల సందడి

**వనభోజనాలు అనేది తెలుగు సాంప్రదాయాలలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆచారం**

**గ్రామసర్పంచ్ సుంకర పిచ్చయ్య**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 04

మునగాల:మండలపరిధిలోని విజయరాఘవపురం గ్రామంలో శుక్రవారం వన భోజనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,ఈసందర్భంగా గ్రామ ప్రజలు ముందుగా గోపయ్య తిరుపతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వనభోజనాల కార్యక్రమం ఘనంగానిర్వహించారు,సర్పంచ్ సుంకరి పిచ్చయ్య మాట్లాడుతూ, వనభోజనాల కార్యక్రమం అనేది తెలుగు సంస్కృతిలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఒక సంప్రదాయ విందు అని అన్నారు, గ్రామప్రజలు అంత కలిసి సుఖశాంతులతో ఉండాలని పాడిపంటలతో కలిసిమెలిసి ఐక్యతగా ఉండాలని కోరారు, ఈకార్యక్రమంలో వార్డ్ నెంబర్లు నిమ్మాని ఝాన్సీ, బోదేష్ నరేష్, కందుల రమణ, సంపంగి శారద, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# కేసీఆర్ హయాంలోనే రైతులకు నిజమైన సంక్షేమం

**రైతులను దగా చేసిన రేవంత్ ప్రభుత్వం**

**హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,**

మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 04





మునగాల:తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైన తీరును ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుంచి 9 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం రాత్రి మునగాల మండలం కలకోవ గ్రామంలో రైతుసదస్సు నిర్వహించారు.వ్యవసాయ రంగం, నీటిపారుదల, యూరియా కొరత, రైతు బీమా, రైతుబంధు తదితర అంశాలపై నిర్వహించిన ఈ సదస్సుకు కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతుబీమా, సాగునీటి సౌకర్యం, ధాన్యం కొనుగోళ్ల ద్వారా రైతులకు అండగా నిలిచామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతుల సమస్యలు మరింత తీవ్రమయ్యాయని విమర్శించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మల్లయ్య యాదవ్ ఆరోపించారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందించడంలో, సాగునీటి విషయంలో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం చేతగానితనం, అసమర్థతతో వ్యవహరిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు.రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ఇచ్చే హామీలను ఇక నమ్మే పరిస్థితి లేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌కు మళ్లీ అధికారాన్ని అప్పగిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం, సాగునీరు, వ్యవసాయ రంగ అభివృద్ధికి బీఆర్ఎస్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్ కుమార్, తాడువాయి సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు తొగరు సీతారాములు,మాజీ జడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్, మునగాల పట్టణ, గ్రామశాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, మాధవరం గ్రామసర్పంచ్ సురేందర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ పత్తిపాక లక్ష్మీనారాయణ, సుంకరి శ్రీనివాసరావు,మండవ వెంకన్న, కలకోవ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బెల్లంకొండ చిన్న వెంకన్న, తొండల లింగయ్య, దొంగరి మోహన్ రావు, యువజన నాయకుడు మణికంఠతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలు రద్దు చేసి 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వాలి.......

**తెలంగాణ రాష్ట్రరైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్**

**కరెంట్ కోతలు రద్దు చేయాలి.కోదాడ సబ్‌స్టేషన్ వద్ద రైతుల నిరసన....**

**ఖమ్మం క్రాస్ రోడ్ సబ్‌స్టేషన్ గేట్లు మూసివేసి నిరసన తెలిపిన రైతులు......**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 04

మునగాల:వ్యవసాయానికి కరెంట్ కోతలు విధిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తక్షణమే కోతలను రద్దు చేసి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించాలని తెలంగాణరాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ సబ్‌స్టేషన్ కు గేట్లు వేసి, గేటు ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ ఏడీఈ వెంకన్నను కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు ఆ హామీని పూర్తిగా తుంగలో తొక్కిందన్నారు. మొదట్లో 24 గంటలు ఇచ్చి, ఆ తర్వాత 18 గంటలకు, ఆపై 13 గంటలకు తగ్గిస్తూ ప్రస్తుతం కేవలం 9 గంటలకే కోత విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక, మరోవైపు కరెంట్ కోతలతో పంటలు పొట్ట దశలోనే ఎండిపోయే పరిస్థితి దాపరించిందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించకపోతే సబ్‌స్టేషన్లను ముట్టడించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతులు బొల్లు రామకృష్ణ, పోటు నరేష్, సామినేని సుబ్బారావు, శేషయ్య, వెంకటేశ్వర్లు, పూర్ణచందర్ రావు, వెంకటరామయ్య, బొల్లు నరేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.






# తెలుగుదేశం పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడిగా కట్టా సతీష్.....

**తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తా...... కట్టా సతీష్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 04

మునగాల:తెలుగుదేశం పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడిగా కట్టా సతీష్ నియమితులయ్యారు. శుక్రవారం మాజీ ఇన్‌ఛార్జి ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గస్థాయి పార్టీ నాయకుల సమావేశంలో కోదాడ పట్టణ అధ్యక్షుడిగా కట్టా సతీష్, ప్రధానకార్యదర్శిగా సంపేట బాలకృష్ణలను నాయకులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ ఆవిర్భావం నుంచి కోదాడ ప్రాంతంలో టిడిపికి బలమైన కేడర్ ఉందని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటీ యువతను భాగస్వామ్యం చేస్తూ పార్టీని మరింత క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన అధ్యక్షుడు కట్టా సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కోదాడ పట్టణంలో అన్ని వార్డ్ ల్లో కమిటీలను ఏర్పాటు చేసి టిడిపిని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాతులూరి గురవయ్య, జనపనేని కృష్ణారావు, కోడే వాసు, పిట్టల శోభన్ బాబు, గోపాలరావు, ముంద్ర రవి, కోదాటి గురవయ్య, గౌని శ్రీనివాస్ గౌడ్, శ్రీ వత్సవ, జంగిలి గోపి, శ్రీమన్నారాయణ, ఏటుకూరి సురేష్, రేవంత్ రెడ్డి, నరేష్ రెడ్డి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# మునగాలమండల కేంద్రంలోఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 04


మునగాల:మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా హనుమాన్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో యాదవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమంలో విజయం సాధించిన వారికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా యాదవ కుల పెద్దలు మాట్లాడుతూ, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రజల్లో ఐక్యత, భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సాంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, హనుమాన్ దేవాలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు



# మృతురాలి కుటుంబానికి రూ.10 వేల సాయం

గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 4:

గట్టుప్పల్ మండలంలోని అంతంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నక్క అంజయ్య తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చండూరు మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి వెంకటేశం శుక్రవారం అంతంపేటకు వెళ్లి లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఐతరాజు హనుమంతు, అంతంపేట ఉపసర్పంచ్ శారదా జబ్బర్‌లాల్, ఐదో వార్డు సభ్యుడు రాణి రవినాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదగోని నరసింహ, భీమనపల్లి మల్లేష్, దండిగ శంకర్, నర్సింగ్ కృష్ణయ్య, అనిమల్ల గిరి, గూడెపూ నరసింహ, కట్ట కృష్ణయ్య, కట్ట యాదయ్య, గూడపూ ఎంకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ దగా పాలనపై బిఆర్ఎస్ రైతు సదస్సు

- రైతాంగానికి కాంగ్రెస్ తీరని అన్యాయం చేస్తోంది
- ఎకరానికి 15,000 రైతు భరోసా హామీని వెంటనే నెరవేర్చాలి
- పాలకుర్తిలో వ్యవసాయ మార్కెట్ నిర్మించాలి: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నీలగిరి వార్త .


రామగుండం నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం, బసంత్ నగర్ జిఎం గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ రావు అధ్యక్షతన కాంగ్రెస్ దగా పాలనపై రైతు సదస్సు ప్రారంభమైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రైతాంగం పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతాంగం తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఎకరానికి ఏడాదికి ?15,000 రైతు భరోసా సాయాన్ని వెంటనే విడుదల చేయాలని, అలాగే క్వింటాల్‌కు ?500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి ప్రాంత రైతులకు సౌకర్యార్థం వెంటనే వ్యవసాయ మార్కెట్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ?రైతుల ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీసేందుకు రాబోయే ఎనిమిది రోజుల పాటు నియోజకవర్గవ్యాప్తంగా వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ



పోరాటాన్ని ఉధృతం చేసేందుకు ప్రతి కార్యక్రమానికి వేర్వేరు సమన్వయకర్తలను నియమించినట్లు స్పష్టం చేశారు. ?రాజకీయాల్లో డబ్బుల కంటే ప్రజాబలమే ముఖ్యమని పేర్కొంటూ, పెద్దపేట గ్రామంలో ప్రత్యర్థులు రూ.20 లక్షలు ఖర్చు చేసినప్పటికీ, బిఆర్ఎస్ పార్టీ కేవలం ప్రజల మద్దతుతో ఘన విజయం సాధించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉండి ఉద్యమిస్తుందని పునరుద్ఘాటించారు. ?ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మూల విజయరెడ్డి, హరీష్ రెడ్డి, రాగం శ్రీనివాస్, సతీష్, బండారి ప్రవీణ్, రామారావుపల్లె వెంకటేష్, పద్మ, సమ్మయ్య యాదవ్, అలవాల రాజయ్య, శ్రీవాణి కిరణ్, మధికరరెడ్డి స్రవంతి తదితరులతో పాటు నియోజకవర్గానికి చెందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీఎం కార్యాలయంలో 'సమయపాలనకు' తూట్లు...!




బాస్ వస్తే బిజీ.. బాస్ వెళ్తే గుడ్‌బై...!

9 గంటల డ్యూటీకి 9.30 గంటల ఎంట్రీల ఆరోపణలు.. భోజన విరామం గంటల్లోకి సాగుతోందంటూ విమర్శలు

"అధికారుల అండదండలు ఉన్నాయి" అంటూ కొందరి ధీమా నిజమేనా..?

బయోమెట్రిక్, సీసీ కెమెరాలపై సమగ్ర విచారణకు డిమాండ్

నీలగిరి వార్త .

ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో సమయపాలన, క్రమశిక్షణకు ఆదర్శంగా నిలవాల్సిన జీఎం కార్యాలయంలోనే 'టైమ్‌పాస్ రాజ్యం' నడుస్తోందా..? అనే ప్రశ్నలు ఉద్యోగ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని సర్వే, పర్సనల్, ఎకౌంట్ సెక్షన్ తదితర విభాగాల్లో కొంతమంది సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరు కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అధికారులు కార్యాలయానికి వచ్చిన తర్వాతే కొందరు సిబ్బంది రావడం, అధికారులు వెళ్లిపోయిన తర్వాత కార్యాలయం నుంచి వెళ్లిపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**9 గంటల డ్యూటీ.. 9.30 తర్వాత ఎంట్రీ...!**

సాధారణంగా ఉదయం 9 గంటలకు విధులు ప్రారంభం కావాల్సి ఉండగా.. సర్వే, పర్సనల్ తదితర విభాగాల్లో కొంతమంది సిబ్బంది 9.30 గంటల తర్వాత కూడా విధులకు హాజరవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక మధ్యాహ్న భోజన విరామం విషయంలోనూ నిబంధనలు గాలికొదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మధ్యాహ్నం 1.00 నుంచి 1.30 గంటల వరకు మాత్రమే భోజన విరామం ఉండాల్సి ఉన్నప్పటికీ.. కొందరు అధికారులు భోజనానికి వెళ్లిన సమయానికి వెళ్లి, వారు తిరిగి వచ్చే సమయానికి అంటే సుమారు 3 గంటల సమయంలోనే విధులకు చేరుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమా కాదా అన్నది బయోమెట్రిక్ హాజరు, సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తే స్పష్టమవుతుందని ఉద్యోగులు పేర్కొంటున్నారు.

**"మాకు అధికారుల అండ ఉంది".. నిజమేనా...?**

మరికొందరు సిబ్బంది "మాకు అధికారుల అండదండలు ఉన్నాయి.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అన్న ధోరణిలో బహిరంగంగా మాట్లాడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇలాంటి వ్యాఖ్యలు నిజంగా జరిగి ఉంటే, వాటిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఉద్యోగులు అంటున్నారు. అధికారుల అండ ఉందనే ధీమాతో ఎవరైనా విధి నిబంధనలను ఉల్లంఘిస్తే.. అది వ్యక్తిగత వ్యవహారం కాదు.. మొత్తం సంస్థ క్రమశిక్షణకు సంబంధించిన అంశం అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**"బాస్ వచ్చాడా..? బాస్ వెళ్లాడా..?' అన్నదే టైమింగ్‌నా...!**

ఉద్యోగి విధులకు హాజరయ్యే సమయం అధికారి కార్యాలయంలో ఉన్నాడా లేదా అన్నదానిపై ఆధారపడి ఉండాలా..? అని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. బాస్ ఉన్నప్పుడు బిజీ.. బాస్ వెళ్లగానే గుడ్‌బై.. అనే పరిస్థితి నిజమైతే, ఇది కేవలం సమయపాలన ఉల్లంఘన మాత్రమే కాకుండా కార్యాలయ నిర్వహణపై కూడా తీవ్ర ప్రశ్నలు తలెత్తేలా చేస్తుందని పలువురు అంటున్నారు.

**బయోమెట్రిక్ ఉన్నా.. ఈ నిర్లక్ష్యం ఎందుకు...?**

జీఎం కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు, సీసీటీవీ వంటి పర్యవేక్షణ వ్యవస్థలు అందుబాటులో ఉన్నప్పటికీ ఇలాంటి ఆరోపణలు రావడం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎవరు ఏ సమయానికి కార్యాలయానికి వచ్చారు? ఎప్పుడు బయటకు వెళ్లారు? ఎంతసేపు విధుల్లో ఉన్నారు? భోజన విరామం ఎంతసేపు తీసుకున్నారు? నిర్ణీత సమయం కంటే ముందే ఎవరైనా కార్యాలయం విడిచారా? అన్న అంశాలపై గత కొంతకాలపు బయోమెట్రిక్ హాజరు వివరాలు, సీసీటీవీ ఫుటేజీలను ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలని ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు. మధ్యాహ్న భోజన విరామం 1.00 నుంచి 1.30 గంటల వరకు మాత్రమేనని ఏజీఎం పర్సనల్ నుంచి లిఖితపూర్వకంగా స్పష్టత ఇచ్చినప్పటికీ, అది కేవలం కాగితాలకే పరిమితమవుతోందా..? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

**జీఎం దృష్టి సారించాల్సిన సమయం వచ్చింది...!**

సింగరేణి సంస్థలో వేలాది మంది కార్మికులు కఠిన పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తుంటే, కార్యాలయ సిబ్బంది సమయపాలనపై ఇలాంటి ఆరోపణలు రావడం సంస్థ ప్రతిష్ఠకు మంచిది కాదని పలువురు పేర్కొంటున్నారు. అందువల్ల మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని అన్ని విభాగాల బయోమెట్రిక్ హాజరును సమగ్రంగా పరిశీలించి, అవసరమైతే సీసీటీవీ ఫుటేజీలతో సరిపోల్చి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. విధి సమయాల్లో గైర్హాజరు, ఆలస్యంగా హాజరు, ముందస్తుగా కార్యాలయం విడిచిపెట్టడం వంటి అంశాలు విచారణలో నిర్ధారణ అయితే సంబంధిత వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

**"కార్మికుడికి ఒక నిబంధన.. కార్యాలయ సిబ్బందికి మరో నిబంధనా..?"**

సింగరేణిలో సాధారణ కార్మికుడు ఒక్క నిమిషం ఆలస్యమైనా హాజరు, క్రమశిక్షణ విషయంలో ప్రశ్నించబడుతుంటే.. అదే సంస్థలోని కార్యాలయ సిబ్బందికి మాత్రం వేరే నిబంధనలు ఉన్నాయా..? అనే ప్రశ్నలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఇకనైనా 'అధికారి ఉన్నప్పుడే విధులు.. అధికారి వెళ్లగానే సెలవు' అనే ఆరోపణలకు చెక్ పెట్టి, జీఎం కార్యాలయంలో ప్రతి ఉద్యోగికి ఒకే విధమైన సమయపాలన, క్రమశిక్షణను కచ్చితంగా అమలు చేయాలని ఉద్యోగులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

నీలగిరి వార్త .:

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని పట్టణ వర్తక, వ్యాపార, వాణిజ్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాపారవేత్తలు, వర్తకులు, వాణిజ్య సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆత్మీయంగా సమావేశమై వారి సమస్యలు, అవసరాలు, పట్టణ అభివృద్ధికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. గోదావరిఖని పట్టణ అభివృద్ధిలో వ్యాపార, వాణిజ్య వర్గాల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. పట్టణంలో వ్యాపార కార్యకలాపాలు మరింత విస్తరించేలా, వ్యాపారులకు అనుకూలమైన వాతావరణం కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి వర్గాన్ని భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, పారిశుధ్యం, తాగునీరు, పట్టణ సుందరీకరణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గోదావరిఖని పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి, వ్యాపారాలకు మరియు ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా వ్యాపారవేత్తలు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో తమ అభిప్రాయాలను పంచుకుని, గోదావరిఖని పట్టణ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కూడా అందరి సహకారంతో గోదావరిఖనిని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి , డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య , కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ వర్తక, వ్యాపార, వాణిజ్య సంఘాల ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ధర్మానికి దిక్సూచి.. భక్తికి ప్రతిరూపం శ్రీకృష్ణుడు...!

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణుని బోధనలు నేటి సమాజానికి ఆదర్శం: సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి

నీలగిరి వార్త .



శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడిని ఆరాధించేందుకు సిద్ధమవుతున్నారు. హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా భావించే జన్మాష్టమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు, కీర్తనలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి మాట్లాడుతూ.. ద్వాపర యుగంలో అధర్మాన్ని అంతం చేసి ధర్మాన్ని స్థాపించేందుకు శ్రీకృష్ణుడు అవతరించాడని పురాణాలు పేర్కొంటున్నాయని తెలిపారు. కంసుడి దుర్మార్గ పాలనకు ముగింపు పలికి ప్రజలకు విముక్తి కల్పించిన శ్రీకృష్ణుడు ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. మహాభారత యుద్ధ సమయంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు అందించిన భగవద్గీత బోధనలు మానవాళికి శాశ్వత మార్గదర్శకాలని అన్నారు. కర్తవ్యనిష్ఠ, నిస్వార్థ కర్మ, సత్యం, ధర్మం, ఆత్మవిశ్వాసం వంటి గొప్ప విలువలను శ్రీకృష్ణుడు ప్రపంచానికి చాటిచెప్పారని తెలిపారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులను బాలకృష్ణుడి వేషధారణలో అలంకరించడం, ఉట్టి కొట్టే కార్యక్రమాలు, భజనలు, కీర్తనలు, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పలుచోట్ల భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి అర్ధరాత్రి సమయంలో శ్రీకృష్ణ జన్మోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. శ్రీకృష్ణుని బోధనలు నేటి సమాజానికి ఎంతో ప్రాసంగికమని, ప్రతి ఒక్కరూ ధర్మాన్ని పాటిస్తూ సత్యం, న్యాయం, మానవతా విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని కర్నే రవి సూచించారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం, భక్తి, ధర్మచింతన నింపాలని ఆకాంక్షించారు.

# తాండూర్‌లో బాలగోపాలుల జాతర

- చిట్టి కృష్ణుల వేషాలతో మురిసిన పట్టణం.. కృష్ణాష్టమికి వెల్లివిరిసిన పండుగ శోభ - కిరీటం.. వేణువు.. నెమలిపింఛం.. - చిన్నారుల కృష్ణవేషాలు ప్రత్యేక ఆకర్షణ - భక్తిశ్రద్ధలతో వేడుకలు

నీలగిరి వార్త .

బాలకృష్ణుల వేషధారణతో తాండూర్ పండుగ కళను సంతరించుకుంది. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. చిన్నారులను బాలకృష్ణుడు, రాధాకృష్ణుల వేషధారణలో ముస్తాబు చేయడంతో వేడుకల్లో చిన్నారుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రులు తమ చిన్నారులను కిరీటం, నెమలిపింఛం, వేణువు, ఆభరణాలతో బాలకృష్ణుడి రూపంలో అలంకరించారు. కృష్ణవేషంలో చిన్నారులు ముద్దుగా కనిపించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందంతో మురిసిపోయారు. చిన్నారుల చిలిపి చేష్టలు, కృష్ణుడి వేషధారణతో ఇళ్లలో పండుగ సందడి నెలకొంది. కృష్ణాష్టమి కోసం తల్లిదండ్రులు ముందుగానే కృష్ణుడి వేషధారణకు అవసరమైన రెడీమేడ్ అలంకరణ వస్తువులను కొనుగోలు చేసి సిద్ధం చేసుకున్నారు. పండుగ రోజు పిల్లలకు వాటిని అలంకరించి బాలకృష్ణుడి రూపాన్ని తీసుకొచ్చారు. కృష్ణాష్టమి వేడుకల్లో ఉట్టి కొట్టే సంప్రదాయానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. బాల్యంలో శ్రీకృష్ణుడు పాలు, పెరుగు, వెన్నను ఇష్టంగా తినేవాడనిడి బాల్య గాథలను పరిచయం చేస్తున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా భక్తులు ఉపవాసాలు పాటించి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. పండ్లు, అటుకులు, బెల్లం, వెన్న, పెరుగు, మీగడ తదితరాలను నైవేద్యంగా సమర్పించారు. ఇళ్లలో ఊయలలు ఏర్పాటు చేసి శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఉంచి భక్తిగీతాలు, కీర్తనలు ఆలపించారు. 5జీ కాలంలోనూ చెక్కుచెదరని సంప్రదాయంఆధునిక సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మన పండుగలు, ఆచార సంప్రదాయాలను కొనసాగించడం మన సంస్కృతికి ప్రతీక అని ఆధ్యాత్మికవేత్తలు పేర్కొన్నారు. చిన్నారులను ఇటువంటి వేడుకల్లో భాగస్వాములను చేయడం ద్వారా మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించవచ్చని పండితులు తెలిపారు.



# కొమరబండ గ్రామంలో బొబ్బలమ్మ జాతర.

నీలగిరి వార్త .

కోదాడ పట్టణంలోని 11వ వార్డు కొమరబండ గ్రామంలో ఈరోజు బొబ్బలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి గ్రామంలోని ప్రజలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు డబ్బు వాయిద్యాలతో ఊరేగింపు సందడి చేస్తూ అమ్మవారు మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ పట్టణ వైస్ చైర్మన్ మల్లేశ్వరి, కోసూరి బద్రి గౌడ్, లక్ష్మీనారాయణ, శోభన్ బాబు, దావూద్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణలో అవినీతి, అక్రమాలే రాజ్యమేలుతున్నాయి

- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం
- ఇచ్చిన హామీల అమలుపై నిర్లక్ష్యం తగదు
- ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తూనే ఉన్నారు

**బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు**

నీలగిరి వార్త.

తెలంగాణలో అవినీతి,అక్రమాలే రాజ్యమేలుతున్నాయని బీ.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు అన్నారు. బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల మోసపూరిత పాలనపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలను చైతన్య పరుస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం ఏటూరునాగారం మండలం లోని మహిళలతోపాటు స్థానిక మహిళలు సైతం అధిక సంఖ్యలో తరలివచారు.ఓడగూడెం నుంచి చేపట్టిన ర్యాలీ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపము వరకు సుమారు మూడు కిలో మీటర్ల మేర కొనసాగింది. బస్టాండ్ సమీపంలోని ధర్నా చౌక్ వద్ద మహిళలు తో పాటు బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై వంటావార్పు చేపట్టి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనరసింహారావు మాట్లాడారు... కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం అని అన్నారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చేసిందేమిటో నిరూపించాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేయడానికి గల కారణాలను చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

### హామీల లెక్క చెప్పకుండా ర్యాలీలెందుకు..?

కాంగ్రెస్ ప్రభుత్వం,మంత్రి సీతక్కపై లక్ష్మీ నరసింహారావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, అనేక డిక్లరేషన్లు అని చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు.33 నెలలు గడిచినా నేటికీ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. ప్రజలకు హామీల లెక్క చెప్పాల్సిన ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని తిట్టడానికే, ర్యాలీలు చేయడానికే పరిమితమైందని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పే బాధ్యత కాంగ్రెస్ దేనని వారు నిప్పులు చెరిగారు.

### 10 ప్రశ్నలతో మంత్రి సీతక్కకు సవాల్

ఏటూరునాగారం ప్రజలకు ఇచ్చిన హామీలపై మంత్రి సీతక్క సమాధానం చెప్పాలని లక్ష్మీ నరసింహారావు డిమాండ్ చేస్తూ 10 ప్రశ్నలను సంధించారు. ఏటూరునాగారం ను రెవెన్యూ డివిజన్ కే సీ ఆర్ ప్రకటించినప్పటికి నేటికి కార్యరూపం దాల్చలేదని అన్నారు.ఏజెన్సీ ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలని పేర్కొన్నారు. నూతన బస్టాండ్ తోపాటు డిపో నిర్మాణం ఎక్కడ అని అన్నారు.ఆధునిక బస్టాండ్, డిపో నిర్మిస్తామని చెప్పి మూడేళ్లు గడిచినా శంకుస్థాపన కూడా చేయకపోవటం తోపాటు వాటికి నిధులు, టెండర్లు కూడా వేయలేదని ఆరోపించారు.గోదావరి కరకట్ట ఎప్పుడు జరుగుతుందని,గోదావరి వరదల్లో ప్రజల ఇళ్లు మునిగిపోతున్నాయని, ప్రతి యేటా ఎస్టిమేట్లు మార్చడం తప్ప కరకట్ట నిర్మాణానికి ఏం చేశారని ప్రశ్నించారు. రైతుకు గిట్టుబాటు ధర ఏమైందని అన్నారు.యూరియా కోసం రైతులు క్యూలలో నిలబడాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందని అన్నారు.రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ లెక్కలేమైనట్టని అన్నారు.కమలాపూర్ ఫ్యాక్టరీ పై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాటం చేసిన సీతక్క నేడు అధికారంలోకి వచ్చి 33 నెలలుగా గడిచినప్పటికి ఎందుకు తెరవలేదని ప్రశ్నించారు.స్థానిక గిరిజన యువతకు ఉపాధి ఎప్పుడు అందిస్తారో చెప్పాలని అన్నారు.రూ.500 గ్యాస్ లెక్కలేమైనట్టని అన్నారు.ఎంతమంది మహిళలకు సబ్సిడీ అందిందని,ప్రకటనలు చేయకుండా , లబ్ధిదారుల జాబితా విడుదల చేయాలని కోరారు.



పోడు పట్టాలకు పరిష్కారం ఎప్పుడో అని అన్నారు.ఆదివాసీల జీవనాధారమైన పోడు భూముల సమస్యపై అసెంబ్లీలో ఎందుకు చర్చించరని,కేసీఆర్ హయాంలో పట్టాలిచ్చి ఆదుకుంటే మీరేం చేశారని ఆయన ప్రశ్నించారు.ఐటీడీఏ నిర్వీర్యమైనప్పటికి గిరిజన మంత్రిగా ఉండి ఐటీడీఏను బలోపేతం చేయకుండా ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారని ప్రశ్నించారు.పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, వృద్ధులు,వితంతువులు, దివ్యాంగుల పెన్షన్ల తోపాటు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఎందుకు ఆగిపోయాయని అన్నారు. 33 నెలల పాలన తర్వాత కూడా ప్రతి సమస్యకు గత ప్రభుత్వాన్ని కారణం గా చూపడం సరైనది కాదని, కాంగ్రెస్ మోసాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.

### ములుగులో జనతా గ్యారేజ్ ఉంది

ములుగు నియోజకవర్గంలో దొరలు,గడీల పాలన అనటం సరైంది కాదని,మాది జనతా గ్యారేజ్ అని లక్ష్మీ నరసింహారావు అన్నారు.బడుగు, బలహీన వర్గాలతో పాటు పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలపై ముందుండి పోరాడుతామని తెలిపారు.ములుగు ప్రజలను దోచుకునే నాయకులకు, సమస్యలను నిర్లక్ష్యం చేసే రాజకీయాలకు రాజకీయంగానే గట్టి రిపేర్లు చేస్తామని గట్టిగ సమాధానం ఇచ్చారు.విమర్శలు చేయటం కాదని,హామీల లెక్కలు చెప్పాలని అన్నారు.

### ఫ్లెక్సీలు,బ్యానర్లు తొలగించడం సిగ్గుచేటు

ప్రజా సమస్యలను గాల్లో వదిలి తెలంగాణలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పై తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టే కార్యక్రమంలో భాగంగా ఏటూరునాగారం లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బ్యానర్లను పోలీస్ అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు తొలగించడం సిగ్గుచేటు అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు పండిన తమ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలు ఆగవని,తమకు ప్రజా మద్దతు ఉందని అన్నారు. అనంతరం వంటావార్పు వద్ద కు చేరుకొని కార్యకర్తలకు,మహిళలకు వడ్డించారు. ఏది ఏమైనప్పటికీ ఏటన్నవరం మండల కేంద్రంలో గులాబీ సైన్యం ఉగ్రూతలూగింది.ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి, ముఖ్య నాయకులు పోరిక గోవింద్ నాయక్,తాటి కృష్ణ,భూక్య జంపన్న,గడదాసు సునీల్ కుమార్, కాకులమర్రి శ్రీలత, కాజా పాషా,ఎండి సర్దార్ పాషా, కాకుల మర్రి ప్రదీప్ రావు, తుమ్మ మల్లారెడ్డి,కాక వెంకటేశ్వర్లు,అంతటి విజయ నాగరాజు, తూరం పద్మ, ఈసం స్వరూప,పోరిక సరితా శ్రీనివాస్,రామ్మూర్తి, మాదరి రామయ్య, కక్ర రవీందర్,తాడు రఘు, కుమ్మరి చంద్రబాబు,శుభల సమ్మయ్య,కుడుముల లక్ష్మీనారాయణ, చిన్నికృష్ణ, లకావత్ నరసింహ నాయక్, మసర గాని వినయ్ కుమార్, బైకాను ఓదెలు,కోళ్ల వెంకన్న, కోయిల మహేష్, కోయిల లక్ష్మి, బండి లక్ష్మి,కొమరం ధనలక్ష్మి, దనపనేని కిరణ్,జాడి బోజారావు, ఎలవర్తి శ్రీనివాసరావు, చిట్టిమల్ల సమ్మయ్య,రాజు యాదవ్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు బోడా శంకర్,మాదరి రాంబాబు, ఆతుకూరి రాంబాబు, కొండగుర్ల లక్ష్మణ్, ఇట్టెం రాంబాబు, వావిలాల రాంబాబు, రామకృష్ణ, ఆనంద్, వావిలాల మోహన్, వలస సత్యం,ఏనుగు మహేష్,మోహన్ నాయక్,తుక్కాని శ్రీనివాస్, పప్పు వెంకట్ రెడ్డి, ఎండి కుర్బాన్, అలీ,ఎడ్లపల్లి నరసింహారావు, మూగల రమేష్, నిమ్మగడ్డ ప్రవీణ్తోపాటు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం:

నీలగిరి వార్త.

క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఓసీ-1, ఓసీ-2, ఏ.ఎల్.పి వివిధ విభాగాల క్రీడాకారుల మధ్య ఇంటర్ డిపార్టుమెంటల్ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్ స్థాయి, కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, క్రీడల సమన్వయ కర్త బుర్ల సదానందం, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**

నీలగిరి వార్త.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల నిర్విరామ సేవా ప్రయాణాన్ని, దేశాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని , వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈనెల 17 నుండి అక్టోబర్ 17 వరకు చేపట్టిన 'సేవా సంకల్ప అభియాన్' ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని శుభమంగళ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రోజున 'సేవా సంకల్ప అభియాన్' జిల్లా కార్యశాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సాయిని మల్లేశం పార్టీ శ్రేణులకు సేవా సంకల్పయాన్ ప్రోగ్రాం కు సంబంధించి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితాన్ని, ఆయన అంకితభావాన్ని కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచించారు. దేశం కోసం, ప్రజల సంక్షేమం కోసం సేవా సంకల్పంతో నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సునీల్ రావు, సీనియర్ నాయకులు, మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కన్నబోయిన ఓదెలు మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని నెరవేర్చడానికి ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ సూచించిన, నిర్దేశించిన ప్రతీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా సాయిని మల్లేశం సూచించారు. సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పోలింగ్ బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం కో కన్వీనర్ సంఘ నరేష్, గుంజేటి శివ , సుగుర్తి జగదీశ్వర చారి , జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి , వైద రామానుజశీ, పుప్పాల రఘు , దండు కొమురయ్య , కరివేద మహీపాల్ రెడ్డి, అలివేలు సమ్మిరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు మోతే గంగారెడ్డి , ఎస్సీ మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ లతోపాటు మండల , జోన్ అధ్యక్షులు, సేవా సంకల్ప్ అభియాన్ మండల కన్వీనర్లు కో కన్వీనర్లు,కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కిరిడిలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్షుడిగా వడ్లూరి నాగేష్.. గ్రామ అధికార ప్రతినిధిగా వడ్లూరి మురళి

నీలగిరి వార్త.

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కిరిడి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాదిగ సంఘం పెద్దలు, నాయకులు, యువకులు, గ్రామస్తుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గంలో వడ్లూరి నాగేష్‌ను అధ్యక్షుడిగా, వడ్లూరి మురళిని గ్రామ అధికార ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గత కొంతకాలంగా ఎమ్మార్పీఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్న నాగేష్, మురళిలకు కీలక బాధ్యతలు అప్పగించడంపై మాదిగ యువత, సంఘం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.నూతన కార్యవర్గం ఎన్నిక అనంతరం అధ్యక్షుడు నాగేష్, గ్రామ అధికార ప్రతినిధి మురళితో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ప్రతి మాదిగ కుటుంబానికి అండగా నిలుస్తా: అధ్యక్షుడు నాగేష్ ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వడ్లూరి నాగేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేస్తానని, ప్రతి మాదిగ కుటుంబానికి అండగా నిలుస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. మాదిగల హక్కుల సాధన కోసం పోరాటం: అధికార ప్రతినిధి మురళి గ్రామ అధికార ప్రతినిధి వడ్లూరి మురళి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యత అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆశయాల సాధన కోసం పనిచేస్తానని, మాదిగలకు రావాల్సిన హక్కులు అందే వరకు పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.

### నూతన కార్యవర్గం వివరాలు

అధ్యక్షులు: వడ్లూరి నాగేష్ గ్రామ అధికార ప్రతినిధి: వడ్లూరి మురళి ఉపాధ్యక్షులు--1: వడ్లూరి రాజేందర్ ఉపాధ్యక్షులు--2: వడ్లూరి సాగర్ ఉపాధ్యక్షులు--3: గోడిసెల




సంతోష్ కార్యనిర్వాహక అధ్యక్షులు: వడ్లూరి మల్లేష్ ప్రధాన కార్యదర్శి: వడ్లూరి వెంకటేష్ కార్యదర్శి--1: వడ్లూరి శ్రావణ్ కుమార్ కార్యదర్శి--2: వడ్లూరి అజయ్ కుమార్ ప్రచార కార్యదర్శి: గోడిసెల చరణ్ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్-చొప్పదండి వాహనదారులకు ఊరట

**తీగలగుట్టపల్లి ఆర్వోబీ వద్ద తారు రోడ్డు నిర్మాణం**

నీలగిరి వార్త.

కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణ పనుల జాప్యంతో ఇబ్బందులు పడుతున్న కరీంనగర్-చొప్పదండి మార్గం వాహనదారులకు ఊరట లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో ఆర్వోబీ సమీపంలో రూ.28 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో తారు రోడ్డును యుద్ధప్రాతిపదికన నిర్మించారు. ఆర్వోబీ నిర్మాణానికి కాంట్రాక్టర్‌కు 2028 వరకు గడువు ఉండటంతో పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా రహదారి సౌకర్యం కల్పించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన మేరకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు చర్యలు చేపట్టి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు కొంత ఉపశమనం కలగనుంది.



నీలగిరి వార్త



# బండి రామకృష్ణ గౌడ్ రేణుక దంపతుల నూతన గృహప్రవేశ వేడుక..

### పాల్గొన్న రామచందర్ గౌడ్ దంపతులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



అక్షిత దినపత్రిక విలేఖరి బండి రామకృష్ణ గౌడ్ రేణుక దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మియాపూర్, కృషి నగర్, లోటస్ ఆస్పైర్ అపార్ట్మెంట్ లో నిర్వహించిన గృహప్రవేశ వేడుకకు మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్ శ్రీవిద్య దంపతులు హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని నాశనం చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిధి

### కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ విమర్శలు విడ్డూరం..!!

### పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..!!

### నవాబుపేట్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కొండల్ యాదవ్.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**



కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు విడ్డూరంగా ఉన్నాయని నవాబుపేట్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కొండల్ యాదవ్ అన్నారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయడం అర్థరహితమని ఆయన పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు, సొంత ఇంటి కల కూడా నెరవేర్చలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యంగా అర్హులైన పేదలకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,పెన్షన్,మహిళలకు ఉచిత బస్ వంటి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోందని అన్నారు.పేద ప్రజల ముఖాల్లో ప్రస్తుతం ఆనందం కనిపిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అర్హులైన కుటుంబాలకు భరోసా కలుగుతోందని కొండల్ యాదవ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని, ప్రజలు గత పాలనకు, ప్రస్తుత పాలనకు తేడాను గమనిస్తున్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి పేదల జీవితాల్లో మరింత వెలుగులు నింపుతుందని కొండల్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాలను ఓర్వ లేక

### రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు రేషన్ కార్డుల వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

### అసత్య ప్రచారాలతో ర్యాలీలు ధర్నాలు నిర్వహిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ

### నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావు గారి వెంకట్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా**

**నవాబుపేట్ మండలం**



రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు పూర్తిగా అర్థరహితమని నవాబ్ పేట్ మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి విమర్శించారు.శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు,సన్నబియ్యం, ఉచిత కరెంటు, ఉచిత బస్సు, 500 కే గ్యాస్, కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తోందని తెలిపారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎవరికీ ఇండ్లు ఇవ్వలేదని,ఇప్పుడు ప్రభుత్వ అభివృద్ధి ని చూసి ఓర్వలేకనే ఆ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు .ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని అన్నారు.బీఆర్ఎస్ సహా ప్రతిపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు కాంగ్రెస్ వైపే నిలబడతారని ధీమా వ్యక్తం చేశారు.చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య సారథ్యంలో రెండేళ్లకు పైగా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు.ప్రజల్లో నిరంతరం ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రభుత్వపరంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

# ఆశపడి ఓటు వేస్తే గోసపడతారని ఆనాడే చెప్పిన కెసిఆర్





### మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే. సబితా ఇంద్రారెడ్డి

### మిషన్ భగీరథ ద్వారా నీళ్లను ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ : మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

### నవాబు పేట్ మండలం రోడ్ల పరిస్థితి అత్యంత దారుణం. స్టేటస్ జనరల్ సెక్రెటరీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్

### రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది : బి ఆర్ ఎస్. స్టేట్ అఫీషియల్ స్పోకస్ పర్సన్ డాక్టర్. విజయ్ ఆర్య క్షత్రియ

### వంటా వార్పు కార్యక్రమం నిర్వహించిన. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రం ముత్యంలా ఉండేది

### నవాబుపేట్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన నాయకులు. మహిళలకు రూ.2500, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మీ, స్కూటీలు ఎగవేత – ప్రభుత్వానికి నిరసనగా వంటా వార్పులి కార్యక్రమం . నవాబు పేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు వంటవార్పు కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రివర్యులు సబిత ఇంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు



ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ మహిళా విభాగం వినూత్న నిరసనకు పిలుపునిచ్చింది. మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వని ప్రభుత్వానికి నిరసన తేలపడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో మహిళలు, దివ్యాంగులు, వృద్ధులతో ప్రత్యేక సదస్సులు నిర్వహించి, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఇచ్చిన హామీల అమలులో జరిగిన వైఫల్యాన్ని ఎండగట్టనున్నారు.- మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైంది- గర్భిణీలకు అండగా నిలిచిన కేసీఆర్ కిట్ ఎందుకు నిలిపివేశారు – కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద తులం బంగారం హామీ గాలికెందుకు- ఇంటర్ దాటిన విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్న యూత్ డిక్లరేషన్ ఏమైంది అంటూ నిలదీస్తూ మహిళలు రోడ్లపైనే వంటా వార్పు చేసి తమ ఆక్రోశాన్ని వ్యక్తం చేయడం జరిగింది పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను కూడా ఈ సందర్భంగా లేవనెత్తుతారు.వెయ్యి రోజులైనా ఒక్క మహిళా పథకాన్ని సరిగా అమలు చేయని ప్రభుత్వ తీరుకు ఈ వంటా వార్పు నిరసన అద్దం పట్టనుంది. అని సబితా రెడ్డి గారు మాట్లాడారు. కార్యక్రమంలో , రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ,ముఖ్య సలహాదారు,విజయ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురుషోత్తం చారి,శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, నవాబుపేట్ మండల మహిళా అధ్యక్షురాలు బార్వాది మంజుల, ఎక్ మామిడి మాజీ ఎంపీటీసీ శ్రీవాణి, ముకుంద రెడ్డి,ఎస్సీసెల్ అధ్యక్షులు కావాలి రాజు, బిసి సెల్, అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, ప్రచారం కార్యదర్శి వెంకట్ రెడ్డి, అధికార ప్రతినిధి సుధాకర్, కార్యనిర్వహణ కార్యదర్శి మాణిక్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు మల్లేశం, ఎస్సీ సెల్, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, విద్యార్థి విభాగ అధ్యక్షులు ఇబ్రహీం, సోషల్ మీడియా అధ్యక్షులు తలారి శేఖర్ , రాజశేఖర్ రెడ్డి, ,సుభాన్ రెడ్డి, లింగం, మహేష్, శ్రీనివాస్, పార్టీ,నాయకులు,రవి ,వెంకటేష్, శేఖర్,వేమారెడ్డి , ముకుంద రెడ్డి, బుచ్చయ్య, , జైపాల్ రెడ్డి, పెంటయ్య, తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పోరాటం ఫలితం విదుల్లోకి పరిశుద్ధ కార్మికుడు తుర్క ఎనికేపల్లి సర్పంచ్

### మంజుల వెంకటేష్ కి ఎమ్మార్పీఎస్ నాయకుల ధన్యవాదాలు...

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గత నెలలో పూడూరు మండలం తుర్క ఎనికేపల్లి గ్రామంలో అదే గ్రామంలో పరిశుద్ధ కార్మికుడిగా పని చేస్తున్న మాల నర్సింలు ను కొన్ని కారణాల చేత గ్రామ కార్యదర్శి మరియు సర్పంచ్, మాల నర్సింలు ను వీధుల నుంచి తొలగించారు ఈ ఈ విధాన్ని మాల నర్సింలు ఎమ్మార్పీఎస్ పూడూరు మండల ఇంచార్జి గంజాయి యేసు మాదిగ కు మరియు జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ, రవి కుమార్ మాదిగ, చిట్టి గిద్ద కిష్టయ్య కీ విన్నవించుకున్నారు ఈ విషయం స్పందించిన మండల ఎమ్మార్పీఎస్ నాయకులు నరేష్ మాదిగ, సుధాకర్ మాదిగ, ప్రకాష్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు మల్లేష్ మాదిగ,లు తుర్క ఎనికేపల్లి గ్రామానికి వెల్లి గ్రామాన్ని సందర్శించి విషయాలను తెలుసుకొని గ్రామ సర్పంచ్ మరియు కార్యదర్శి నీ కలిసి మాల నర్సింలు ను మళ్ళీ విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అనంతరం గ్రామ సర్పంచ్ మంజుల వెంకటేష్ కోరగా వారు స్పందించి మాల నర్సింలు ను విధులకు తీసుకున్నారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు సర్పంచ్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు...



# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### ఆకట్టుకున్న చిన్నారుల శ్రీకృష్ణుడి వేషధారణలు

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబరు 4:**

గట్టుప్పల్ మండల కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వరలక్ష్మి వ్రత వేడుకల అనంతరం చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో సందడి చేశారు. చిన్నారుల ముచ్చటైన వేషధారణలు, కృష్ణుడి లీలలను ప్రతిబింబించేలా చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనంతరం స్థానిక శివాలయం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు, భక్తులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారులు చూపిన సందడి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# శేరిగూడెంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### ప్రత్యేక పూజలు.. ఉట్టి కొట్టిన చిన్నారులు

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 4:**

గట్టుప్పల్ మండలంలోని యాదవ కులస్తులు ఎక్కువగా ఉన్న శేరిగూడెం గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పంకర్ల ప్రభాకర్, ఆలయ కమిటీ చైర్మన్ పంకర్ల యాదయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు గ్రామంలోని సీతారాముల ఆలయంలో అర్చకులు అశోక్ మంత్రోచ్చారణతో శ్రీకృష్ణ పరమాత్మునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబు చేసి వేడుకల్లో పాల్గొనిపించారు. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టి కొట్టేందుకు చిన్నారులు పోటీపడటంతో కార్యక్రమం సందడిగా సాగింది. భక్తుల కృష్ణనామస్మరణలు, భక్తిగీతాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేడుకలకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ముడిగే అరుణ మురళి, వార్డ్ మెంబర్ మద్ది మహేష్,గొడ్డేటి యాదయ్య, మద్దిరాజు, ప0కర్లఉపేందర్, సత్తయ్య, లింగయ్య, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 5, 6, 12, 13 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు

**నిజామాబాద్, సెప్టెంబర్ 3 :**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 5, 6, 12, 13 తేదీలలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మొదటి విడతగా 5, 6 తేదీలలో, రెండవ విడతగా 12, 13వ తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కొనసాగుతుందన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు సందర్భంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బీూూ) తమకు కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటర్లకు అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8లతో పాటు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు ఫారం-6 ద్వారా, ఓటరు జాబితాలోని పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7 ద్వారా, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు, చిరునామా మార్పు వంటి వాటికి ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని, ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు పరిశీలించేందుకు సహకరించాలని సూచి ంచారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైన సవర ణలు, మార్పులు లేదా కొత్తగా ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురు ఎంపిక

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : తూర్పుగోదావరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు కొవ్వూరు పట్టణ మండల నుంచి నలుగురు విద్యావేత్తలు ఎంపికయ్యారు విద్యారంగానికి వారు అందిస్తున్న అమూల్యమైన సేవలు, బోధనలో అవలంబిస్తున్న నూతన పద్ధతులు ఈ పురస్కారాలకు వారిని అర్హులుగా చేశాయి. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ, పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి వీరు చేస్తున్న కృషి ఉపాధ్యాయ లోకానికి ఆదర్శప్రాయంగా నిలిచింది. విద్యా ప్రమాణాల మెరుగుదలకు వారు పడుతున్న శ్రమకు ఈ గుర్తింపు ఒక నిదర్శనం. ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపికైన వారిలో కొవ్వూరు మండలం ఐ.పంగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్.ఎల్.ఎన్.వి. రామారావు, అదే పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు పి. విజయ రవికుమార్, కొవ్వూరు మండలం వాడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. యుగంధర్ కుమార్, కొవ్వూరు పట్టణ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఈ. గంగాభవాని ఉన్నారు. ఉత్తమ గురువులుగా ఎంపికై ప్రాంతానికి పేరు తెచ్చిన ఈ విద్యాప్రదాతలకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, ప్రజలు తమ ఇబ్బందులను ఎమ్మెల్యేకు నేరుగా విన్నవించుకున్నారు. ప్రధానంగా సీసీ రోడ్ల నిర్మాణం, నూతన పింఛన్ల మంజూరు, భూ సమస్యల పరిష్కారం వంటి పలు అంశాలపై వినతిపత్రాలను అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే ముప్పిడి క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను అధికారులకు తెలియజేసే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి అండగా నిలవడమే మా ధ్యేయం. ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, ప్రతీ గడపకూ సంక్షేమం, ప్రతీ ఊరికీ అభివృద్ధి ఫలాలు అందేలా నిరంతరం శ్రమిస్తాం. ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న సమస్యలైనా సరే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు



## పైడిమెట్ట ఎత్తిపోతల పథకాలో ని కాలిపోయిన 350 హెచ్.పి. మోటార్





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం:తాళ్లపూడి మండలంలోని పైడిమెట్ట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఎత్తిపోతల పథకానికి చెందిన పంపు హౌస్‌లో ఉన్న 350 హెచ్.పి. సామర్థ్యం గల మోటార్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయినట్లు పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు ముళ్ళపూడి రామచంద్రం వెల్లడించారు.గత కొంతకాలంగా ఈ పథకం శిథిలావస్థకు చేరుకుందని, దీనిని పూర్తిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న తరుణంలో వరుస ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోగా, స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చొరవతో వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఆ సమస్య సద్దుమణిగిందనుకునే లోపే, ఇటీవల మరమ్మతుల్లో ఉన్న ఈ 350 హెచ్.పి. మోటార్ మంటలకు ఆహుతైంది., అంతంతమాత్రంగా సాగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఈ మోటార్ దగ్ధం కావడం తీరని లోటుగా మారింది. దీనివల్ల వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ప్రక్రియకు తీవ్ర అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉందని. వెంటనే ప్రభుత్వం స్పందించి కాలిపోయిన మోటార్ స్థానంలో కొత్తది ఏర్పాటు చేయాలని, శిథిలావస్థకు చేరిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఆధునీకరించి రైతులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.


# కొవ్వూరులో అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్..

## రూ.లక్షల విలువైన బంగారం స్వాధీనం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : తూర్పు గోదావరి జిల్లాలో రాత్రి సమయాల్లో ఇళ్ల తాళాలు పగులగొట్టి వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను కొవ్వూరు పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో కొవ్వూరు శివారులోని గామన్ వంతెన రహదారి మార్గంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు నిందితులు అదుపులోకి వచ్చారు. కొవ్వూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన భూపతి అశోక్ అలియాస్ పండు (29), చాగల్లు వెంకట కృష్ణ సినిమా హాల్ సమీప ప్రాంతానికి చెందిన కె.నాగ శివ సాయి కుమార్ అలియాస్ సాయి (22), కొవ్వూరు లెప్రసి కాలనీకి చెందిన కందవల్లి గణేష్ అలియాస్ గని (25) నిందితులుగా గుర్తించారు.కొవ్వూరు గ్రామీణ, పట్టణ ప్రాంతాలతో పాటు చాగల్లు, తాడేపల్లిగూడెం గ్రామీణ, పట్టణ, రాజమహేంద్రవరం మూడవ పట్టణ, తణుకు గ్రామీణ, కడియం, అనపర్తి, మండపేట పట్టణ, సమిశ్రగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 17 ప్రాంతాల్లో ఈ ముఠా చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. నిందితుల నుంచి వివిధ ప్రాంతాల్లో దోచుకున్న సుమారు 160 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు రికవరీ చేశారు. కొవ్వూరు గ్రామీణ పరిధిలో 15 గ్రాముల బంగారు గొలుసు, ఒక గ్రాము బంగారు రూపు, చాగల్లు ప్రాంతంలో 23.140 గ్రాముల బంగారు నెక్లెస్, రాజమహేంద్రవరం మూడవ పట్టణ పరిధిలో 39.5 గ్రాముల బంగారు కడ్డీని పోలీసులు రాబట్టారు. అలాగే తాడేపల్లిగూడెం గ్రామీణ ప్రాంతంలో 16 గ్రాముల నాను త్రాడు, 6 గ్రాముల సూత్రాలు, 12 గ్రాముల నల్లపూసల దండ, 20 గ్రాముల బంగారు చైన్లు, 12 గ్రాముల ఉంగరాలు, 14.5 గ్రాముల చెవి దుద్దులను స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం నిందితులను కోర్టుకు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఉత్తర్వుల మేరకు కొవ్వూరు సబ్ డివిజన్ డీఎస్పీ జి.దేవకుమార్, కొవ్వూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ కె.విజయ బాబు ఆధ్వర్యంలో కొవ్వూరు రూరల్ ఎస్సై కె.శ్రీహరి రావు, చాగల్లు ఎస్సై కె.నరేంద్ర, క్రైమ్ ఎస్సై రవీంద్ర మరియు పోలీస్ సిబ్బంది ఈ కేసును దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశారు. కోర్టుకి తరలించారు.




## తాళ్లపూడి మండలంలో ఐదుగురు ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల పరిధిలో విద్యా రంగంలో విశేష సేవలందించిన ఐదుగు రు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యా రు. ఈ మేరకు తాళ్లపూడి మండల విద్యాశాఖ అధికారి బాలమణి ఒక ప్రకటన ద్వారా ఈ వివరాలను వెల్లడిం చారు. ఎంపికైన ఉపాధ్యాయులు గురు వారం జరగనున్న ఉపాధ్యాయ దినోత్స వ వేడుకల్లో ఈ పురస్కారాలను అందు కోనున్నారు. తాళ్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి వి. దేవీ వరలక్ష్మి, పెద్దేవం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి కే. ప్రసాద రావు, గజ్జరం మండల పరిషత్ పాఠశా ల నుంచి జె.డి. సునీత, వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి కే. భరత్ రాజ్, అలాగే గజ్జరం మండల పరిషత్ పాఠశాల నుంచి జి. సతీష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిలో ఉన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వీరు చేస్తున్ కృషి గుర్తించి ఈ అవార్డులకు ఎంపిక చేయడం పట్ల తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఐదుగురికి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏ.పి.టి.ఎఫ్) తూర్పుగోదావరి జిల్లా శాఖ తరపున ఘనంగా శు భాకాంక్షలు తెలిపారు.



## పారిశ్రామిక అభివృద్ధికి అడుగులు తాడిపూడి, బయ్యవరం భూముల పరిశీలన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి మరియు బయ్యవరం గ్రామాల పరిధిలోని పొలాలను పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలుగా గుర్తించేందుకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, కొవ్వూరు ఆర్డీఓ కె. ఆనందరావు శుక్రవారం సంయుక్తంగా పరిశీలించారు.నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. తాడిపూడి, బయ్యవరం గ్రామాల పరిధిలోని భూముల్లో పరిశ్రమలు ఏర్పాటయితే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. పరిశ్రమల రాక ద్వారా ఈ ప్రాంతం ఆర్థికంగా పురోగతి సాధించడంతో పాటు రైతులకు కూడా తగిన మేలు జరుగుతుందని ఆయన వెల్లడించారు.ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ లావణ్య, తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, చలపటీ సత్య వాసు సర్వేయర్ పలువురు స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.





## చెట్ల పొదల్లో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

**నీలగిరి వార్త**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనిధి యూనివర్సిటీ సమీపంలో చెట్ల పొదల్లో గుర్తుతెలియని మహిళ మృతదేహం శు క్రవారం లభ్యం కావడం కలకలం రేపింది.యూనివర్సిటీ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్‌ను రప్పించి ఘటనాస్థలంలో ఆధారాలను సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.మృతురాలి వయస్సు సుమారు 20 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండవచ్చని, ఆమె వారం రోజుల క్రితమే మృతి చెంది ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటన హత్యా? లేక ఇతర కారణాలతో మహిళ మృతి చెందిందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.మృతురాలి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ఆరా తీస్తున్నారు. పోస్టుమార్టం, ఫోరెన్సిక్ నివేదికలు అందిన అనంతరం మృతికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు



## అనారోగ్య బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి.ఎమ్మెల్యే జీఎస్సార్..

**నీలగిరి వార్త**

భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం, భూపాలపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. గణపురం మండలంలో 29 మంది లబ్ధిదారులకు 7,13,600/- మరియు భూపాలపల్లి మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు 7,03500/- లా విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు వైద్య చికిత్సల కోసం ఆర్థికంగా ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందజేస్తోందని అన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.సీఎంఆర్ఎఫ్ సాయం అవసరమైన వారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే గారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి

**ఖమ్మం ప్రెస్ క్లబ్ కు వెంటనే ఎన్నికలు జరపాలి**

**ప్రభుత్వం స్పందించని పక్షంలో పోరాటం తప్పదని స్పష్టం చేసిన రాష్ట్ర నేత ఎన్.ఎస్. రావు**

**డబ్ల్యూజేఐ సభ్యులకు జాతీయ డిజిటల్ మెంబర్షిప్ కార్డుల అందజేత**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 4 :**

దశాబ్దాలకు పైగా గంపెడాశతో ఎదురు చూస్తున్న జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు, తెలంగాణ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టులకు ఎల్.ఐ.జి, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించింది. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని కోరింది. అలాగే ఖమ్మం ప్రెస్ క్లబ్ పై జరుగుతున్న విచారణను తక్షణమే పూర్తి చేసి, ఎన్నికలు నిర్వహించాలని సంబంధిత జిల్లా అధికార్లకు విజ్ఞప్తి చేసింది. శుక్రవారం ఖమ్మంలోని ఎన్.ఎస్.పి రామాలయం ఫంక్షన్ హాల్లో యూనియన్ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా డబ్ల్యూజేఐ సమావేశంలో ఈ మేరకు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా ఆన్ లైన్ మెంబర్షిప్ ఫామ్స్ పూర్తి చేసిన సభ్యులకు డబ్ల్యూజేఐ నేషనల్ కమిటీ జారీ చేసిన 'డిజిటల్ మెంబర్షిప్ కార్డులు' అందజేయడంతో పాటు, సభ్యుల నుండి సభ్యత్వ అంగీకార పత్రాలను స్వీకరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 'డబ్ల్యూజేఐ' మాత్రమే సభ్యులకు అత్యంత పారదర్శకంగా జాతీయ డిజిటల్ మెంబర్షిప్ కార్డులను అందజేస్తుంది. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి ఎన్. ఎస్ రావు మాట్లాడుతూ దశాబ్దాలు గడుస్తున్నా, ప్రభుత్వాలు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించక పోవడం విచారకరమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు కావస్తున్నా, ఇంత వరకూ ఈ సమస్య కొలిక్కి రాలేదన్నారు. ఇక ఏ మాత్రం తాత్సారం చేయకుండా తక్షణమే జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు సంబంధించి ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్టుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే, డబ్ల్యూజేఐ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు అనేక పోరాటాలు సాగించడంతో పాటు పలు జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తుందన్నారు. జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్దరించాలని కేంద్ర రైల్వే మంత్రిని కోరినట్లు చెప్పారు. అలాగే, స్టేట్ బస్ పాసులపై అధనంగా విధించిన టోల్ టాక్స్, సెస్ అను తొలగించాలని టీజీ ఆర్టీసీ ఎం.డికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఇకపై కూడా జర్నలిస్టుల సమస్యలపై డబ్ల్యూజేఐ రాజీలేని పోరాటాలు సాగిస్తుందని ఎన్. ఎస్ రావు స్పష్టం చేశారు. సమావేశంలో డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కో కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ, ప్రెస్ క్లబ్ ఇంచార్జి కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జాబిశెట్టి కుటుంబ రావు, గోగుల నారాయణ రావు, మోడెపల్లి కిరణ్, ఏనిగండ్ల శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు బోడపట్ల సతీష్, పసుపులేటి ఉపేందర్, పొనకంటి ఉపేందర్ రావు కొత్తగా డబ్ల్యూజేఐలో చేరారు.




# ఐక్యంగానే ఉన్నాం

**-మరింత సంక్షేమం దిశగా పాలన**

**-సురేఖ తొలగింపు బాధే కానీ తప్పదు**

**-కార్పోరేషన్లో జూబ్లీహిల్స్ తరహా వ్యూహం**

**-జర్నలిస్టుల సంక్షేమానికి కృషి**

**-ఐజెయు మీట్ ద ప్రెస్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 4 :**

కాంగ్రెస్ పార్టీలో వర్గాలు లేవని భిన్నాభిప్రాయాలు ఉన్నా ఐక్యంగా పనిచేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. పాత, కొత్త అనే బేధం లేకుండా అందరిని కలుపుకుపోతూ సమర్థులైన వారికి అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. సిటీ కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్లో మీట్ ద ప్రెస్ నిర్వహించారు. టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు సమన్వయకర్తగా వ్యవహరించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ జిల్లాలో ముగ్గురు మంత్రుల మధ్య ఐక్యత లేదని లక్షణరేఖలు గీసుకుని పనిచేస్తున్నారన్న ప్రశ్నకు సత్యనారాయణ స్పందిస్తూ అది ప్రచారం మాత్రమేనని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంత్రులు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని కాంగ్రెస్ కార్యాలయానికి సైతం ముగ్గురు మంత్రులు వస్తున్నారని కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నారని ఆయన తెలిపారు. కొండా సురేఖ తొలగింపు బాధకరమేనని ఓబిసి బిడ్డగా ఆమె తొలగింపు పట్ల ఆవేదన ఉన్నా ప్రస్తుత పరిస్థితులు తొలగింపుకు కారణమైన అంశాల పట్ల కాంగ్రెస్ అధి నాయకత్వంతో ఏకీభవిస్తున్నానని సత్యనారాయణ తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందిస్తూ ప్రభుత్వాలు మారినా పాలనకు సంబంధించిన అంశాలు కొనసాగుతాయని రాజీవ్ సాగర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ గోదావరిపై ఎత్తిపోతలు ప్రారంభించిందని దాని పేరు మార్చి సీతారామ పేరుతో బిఆర్ఎస్ కొనసాగించిందని దానిని కాంగ్రెస్ పార్టీ పూర్తి చేస్తుందన్నారు. సీతారామ పట్ల నిర్లక్ష్యం లేదని గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మంజిల్లాకు అందించడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ లోటు బడ్జెట్తో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రారంభమైందని బిఆర్ఎస్ ఉద్యోగుల వేతనాలు ఇవ్వలేక పదవీ విరమణ గడువును పొడిగించిందని, రీయంబర్స్మెంట్ పెండింగ్లో ఉంచిందని బిఆర్ఎస్ తప్పులను కాంగ్రెస్ పార్టీ సరిచేస్తూ పాలనను గాడిలో పెడుతుందన్నారు. 22ఏ పై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ అధికారుల తప్పిదాల కారణంగా సమస్య తలెత్తిందని దానిని వీలైనంత మేర రైతాంగానికి నష్టం జరగని రీతిలో పరిష్కారం ఉంటుందని కేటిఆర్, హరీష్ రావులు బిఆర్ఎస్ పార్టీ దానిని రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాల అమలులో విఫలమైందన్న మీడియా




ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని సత్యనారాయణ తెలిపారు. మరో రెండేళ్ల సమయం ఉందని ఈ రెండేళ్ల కాలంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు వ్యవసాయం, విద్య, వైద్య రంగాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తుది బిల్లులకు సంబంధించి సత్వర చెల్లింపులు జరిగేవిధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ముగ్గురు మంత్రులతో తనకు సఖ్యత ఉందని డిసిసి నిర్వహిస్తున్న ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు వివిధ శాఖల ద్వారా సమన్వయం చేస్తున్నామన్నారు. కార్పోరేషన్ ఎన్నికలపై కదిలిక లేదన్న మీడియా ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తరహా వ్యూహాన్ని ఖమ్మంలో అమలు చేస్తామని బిఆర్ఎస్ తమకు సరైన పోటీ కాదన్నారు. మాకు ప్రచారానికి పది రోజులు చాలునని ఆయన సమాధానం ఇచ్చారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని ఖమ్మం సొసైటీ స్థలాల పంపిణీకి సంబంధించి త్వరలో మంత్రుల దృష్టికి, పిసిసి అధ్యక్షుని దృష్టికి తీసుకుపోతా మన్నారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి డిసిసి అధ్యక్షునిగా కృషి చేయడంతో పాటు ఇండ్ల స్థలాల సాధనకు జర్నలిస్టులతో కలిసి పనిచేస్తానన్నారు. మీట్ ద ప్రెస్కు ముందు నూతి సత్యనారాయణ గౌడ్ను టియుడబ్ల్యూజె (ఐజెయు) ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, అధ్యక్షులు కనకం సైదులు, ఐజెయు నాయకులు వనం వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి శ్రీనివాస్, మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర విజయోత్సవ సభ

**ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా ఖమ్మంలో నేడు యాత్ర**

**అర్బన్ తహశీల్దారు ఆఫీస్ నుంచి రఘునాథపాలెం వరకూ**

**జర్నలిస్టులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున తరలాలి: టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి పిలుపు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 4 :**

ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్, హెచ్- 2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శనివారం ఖమ్మం నియోజకవర్గంలో ముగుస్తుందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండల కేంద్రాల్లో నిర్వహించిన పాదయాత్ర విజయవంతం అయిన నేపథ్యంలో ఖమ్మం వైరా రోడ్డులోని ఎస్ ఆర్ గార్డెన్ పార్కింగ్ స్థలంలో విజయోత్సవ సభను శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చివరిరోజు పాదయాత్ర షెడ్యూల్ తో పాటు ముగింపు సభను విజయవంతం చేయాల్సిందిగా శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. చివరి రోజు పాదయాత్రలో భాగంగా ముందుగా జడ్పీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఉదయం 9 గంటలకు అర్బన్ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. అక్కడి నుంచి కాల్వొడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జి మీదుగా మయూరిసెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం బస్ డిపో రోడ్డు, రాపర్తి నగర్, కొత్త బస్టాండ్ మీదుగా పాదయాత్ర సాగుతుందని వివరించారు. ఎన్టీఆర్ సర్కిల్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఇల్లందు రోడ్ లో ఉన్న రఘునాథపాలెం తహశీల్దార్ కార్యాలయం వరకూ యాత్ర సాగుతుందని పేర్కొన్నారు. అక్కడి నుంచి ర్యాలీగా ఎస్ఆర్ గార్డెన్ కు చేరుకుని మధ్యాహ్నం 12 గంటల తర్వాత పార్కింగ్ స్థలంలో విజయోత్సవ సభ కొనసాగుతుందని తెలిపారు. ఈ సభకు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు, యూనియన్ రాష్ట్ర , జిల్లా నాయకత్వం హాజరయ్యే సభకు యూనియన్ లకు అతీతంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

# YY99 యాప్లో యువకుడిని 'హనీ ట్రాప్' చేసి రూ.14.75 లక్షలు మోసం చేసిన నిందితుడి అరెస్ట్





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ సైబర్ నేరాలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TGCSB) డైరెక్టర్ శ్రీమతి శిఖా గోయల్, IPS గారి ఆదేశాల మేరకు, వరంగల్ సీపీ గారి పర్యవేక్షణలో, జబ్రూూ వరంగల్ SHO ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ కె. అశోక్ కుమార్, PC లు బి. శివ క్రిష్ణ, దినేష్, భరత్, జహూర్ మొహ్మద్ ప్రత్యేక దర్యాప్తు చేపట్టి హనీ ట్రాప్ సైబర్ మోసానికి పాల్పడిన ఒక నిందితుడిని తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లాలో అరెస్ట్ చేశారు.కేసు వివరాలు:సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వరంగల్ జతీ.చీశీ.21/2026లో హనీ ట్రాప్ సైబర్ మోసానికి పాల్పడి రూ.14,75,100/- మోసం చేసిన నిందితుడిని జబ్రూూ వరంగల్ పోలీసులు తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లాలో మణికందన్ చల్లముట్టు నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.వరంగల్ కు చెందిన ఫిర్యాదుదారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది.ˉ99 వెబ్సైట్ ద్వారా 'లావణ్య' అనే మహిళగా నిందితుడు నటిస్తూ బాధితుడితో పరిచయం ఏర్పరచుకుని, సన్నిహితంగా మెలుగుతూ అతని నమ్మకాన్ని పొందాడు. అనంతరం అత్యవసర అవసరాలు, విద్యా/పరిశోధన ఖర్చులు, వైద్య వ్యక్తిగత అవసరాల పేరుతో భావో ద్వేగంగా ఒత్తిడి చేసి డబ్బులు బదిలీ చేయించుకున్నాడు. వివిధ బ్యాంకు/ఖూ× లావాదేవీల ద్వారా మొత్తం రూ.14,75,100/- బదిలీ చేయించుకున్నట్లు దర్యాప్తు లో వెల్లడైంది. సాంకేతిక ఆర్థిక ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించిన జబ్రూూ వరంగల్ సైబర్ క్రైమ్ పోలీసుల బృందం సేలం జిల్లాలో, తమిళనాడు లో అరెస్ట్ చేసి, కోర్టు ఎదుట హాజరుపరిచి రిమాండ్కు తరలించింది.పోలీసుల సూచనలుఆన్లైన్లో పరిచయమయ్యే వ్యక్తులను పూర్తిగా నమ్మి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు లేదా డబ్బులను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని లేదా పంపించవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా, డేటింగ్ చాటింగ్ యాప్లలో పరిచయమయ్యే వ్యక్తులు డబ్బులు అడిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రెండు కార్ల మధ్యలో స్కూటీ ఇరుక్కుని బాలుడి మృతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో స్థానికుల కథనం ప్రకారం, హోటల్ ఇంటర్నేషనల్ వద్ద డిగ్రీ కళాశాల వైపు నుంచి కామారెడ్డి బస్టాండ్ వైపు రెండు కార్లు ఒకదాని వెంట ఒకటి వస్తున్నాయి. అదే సమయంలో సడెన్?గా యూటర్న్ తీసుకున్న ఓ ఎలక్ట్రిక్ స్కూటీ రెండు కార్ల మధ్యలో చిక్కుకుంది. ఈ ప్రమాదంలో శ్రీరామ్?నగర్? కాలనీకి చెందిన హేమంత్(15) మృతి చెందగా.. అదే కాలనీకి చెందిన లోకేష్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే వారిని జీజీహెచ్?కు తరలించారు.



# మాల సంఘం ఆధ్వర్యంలో మాదాసు రాముర్తికి పదవి విరమణ వీడ్కోలు సన్మానం.



**నీలగిరి వార్త:**

స్థానిక గోదావరిఖని మాల సంఘం రామగుండం ఆధ్వర్యంలో సింగరేణి కార్మిక సంఘం నాయకుడు ,సామాజిక చైతన్యకారుడు, తెలంగాణ ఉద్యమకారుడు ,కవి రచయిత శ్రీ మాదాసి రామ్మూర్తి గారికి పదవి విరమణ సందర్భంగా మరియు తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు కత్తెరమల్ల రమేష్ కి తెలంగాణ ఉద్యమకారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఘనంగా ఘనంగా సన్మానించడం జరిగింది. వక్తలు మాదాసి రామ్మూర్తి గురించి మాట్లాడుతూ మాట్లాడుతూ సామాజిక స్థితిగతులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనుషులు ఏ విధంగా అభివృద్ధి చెందాలో ఏ విధంగా నిజాయితీగా ఉండాలో తనదైన స్టైల్ లో ముద్ర వేసుకుంటూ తన కలం గళం తో ప్రజల మనసు దోచుకుంటూ వెళుతున్నటువంటి రామ్మూర్తి అన్నగారు మందికి ఆదర్శమని వారు కొనియాడారు. ఉద్యోగంలో ఉన్నప్పటికీ కూడా మిగతా రంగాలలో కూడా సమయం కేటాయించి రాణించడం గొప్ప విషయం అని కొనియాడారు. రానున్న రోజులలో పూర్తి సమయం కేటాయించి ప్రజలను చైతన్యపరచి మంచి దిశలో ముందుకు నడపాలని వారు ఆకర్షించారు. మరియు అలాగే కత్తెరమల్లె రమేష్ అన్న గురించి మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ గానే కాకుండా ఉద్యమ సమయంలో చురుకైన పాత్ర పోషించి ఒక మారు ఎన్ టి పి సి కార్పొరేటర్ గా కూడా గెలిచి అభివృద్ధి చేసి ప్రజల మనసులను గెలిచినటువంటి వ్యక్తి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు కార్పొరేషన్ అధ్యక్షులు సోగ్గాల వెంకన్న జనరల్ సెక్రెటరీ మద్రి ఐలయ్య ఉపాధ్యక్షులు దాసరి రామస్వామి అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి కోశాధికారి నంది నరేష్ సలహాదారులుదేవా వెంకటేశం , పిట్టల వెంకటి సెక్రటరీలు నూకల మొండి అందుగుల లింగయ్య దాసరి కృష్ణయ్య, జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు టీం జనరల్ సెక్రెటరీ అందుగుల రాజేష్ మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్, మరియు బక్కి కిషన్ , యూత్ ఉపాధ్యక్షులు యుగేందర్ , ప్రధాన కార్యదర్శి రామ్కి శ్రావణ్, దెబ్బేట కమలాకర్ , తోటి చెర్ల రత్నాకర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# కూడా చైర్మన్ ఎంపికైన సందర్భంగా.

## గుండు సుధారాణికి పద్మశాలి సంఘం నాయకుల శుభాకాంక్షలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో కూడా చైర్మన్ గుండు సుధారాణికి కూడా చైర్మన్ వచ్చిన సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించిన పద్మశాలీలు వరంగల్ బీసీ నాయకురాలు, పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన శ్రీమతి గుండు సుధారాణి ప్రభాకర్ కూడా చైర్మన్ పదవి లభించిన సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు ఆమెను కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.లయన్ డాక్టరు ఆడెపు రవీందర్ మాట్లాడుతూ, పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన గుండు సుధారాణికి చైర్మన్ పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆమె తన పదవిని సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, ముఖ్యంగా బీసీ మరియు పద్మశాలి వర్గాల అభివృద్ధికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ వద్నాల నరేందర్, పట్టణ అధ్యక్షులు డి.ఎస్. మూర్తి, యువజన సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు, జిల్లా కార్యదర్శి గోరంట్ల రాజు, ఏకబ్రం, గుండు రవి, భద్రయ్య తదితర పద్మశాలి సంఘం నాయకులు పాల్గొని గుండు సుధారాణికి శుభాకాంక్షలు తెలిపారు.గుండు సుధారాణి నాయకత్వంలో పద్మశాలి సమాజానికి మరింత గుర్తింపు, అభివృద్ధి మరియు సంక్షేమం సాధించాలని సంఘ నాయకులు ఆకాంక్షించారు.



# స్థానిక నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎస్ ఐ ఆర్ నోటీసుల ఆరోపణల పై ఖండన.

## ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో నోటీసుల జారీ పై వివరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కేంద్ర ఎన్నికల సంఘం (ECI) మార్గదర్శకాల ప్రకారమే SIR (Special Intensive Revision) ప్రక్రియ వేగవంతంగా పారదర్శకంగా సాగుతోంది. స్థానిక నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నట్లుగా ఓటర్లను ఇబ్బంది పెట్టడం ఈ నోటీసుల ఉద్దేశం కాదు.స్పష్టత వాస్తవాలు మ్యాపింగ్ లేకపోవడం పాత SIR (2002--2004) ఓటర్ల జాబితా రికార్డులతో ప్రసిద్ధ డేటాబేస్ మ్యాచ్ కాకపోవడం వల్ల, ఓటరు పౌరసత్వం/అర్హత నిరూపణకు గాను మార్గదర్శకాల ప్రకారమే నోటీసులు జారీ చేయడం జరుగుతోంది.పేర్ల వ్యత్యాసాలు ఓటరు పేరు, ఇంటిపేరు లేదా వయస్సు నమోదులో సాంకేతిక లోపాలు/తేడాలు ఉన్న సందర్భాల్లో వాటిని సరిదిద్దేందుకే (Discrepancy Correction) నోటీసులు ఇస్తున్నాము.జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ ప్రక్రియలో ఎటువంటి అయోమయం, పొరపాట్లు జరగకుండా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద ఐఏఎస్ స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. అందులో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి, క్షేత్రస్థాయి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు .నిబంధనల ప్రకారమే నోటీసులు బిఎల్ఓ (BLO) లు ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టడం లేదు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటించడం ప్రతి ఓటరు బాధ్యత సులభమైన ప్రక్రియ సుదూర ప్రాంతాల్లో ఉండేవారు లేదా తాత్కాలికంగా వేరే ప్రాంతంలో ఉన్నవారు ఆందోళన చెందాల్సిన పనిలేదు. వారి కుటుంబసభ్యుల ద్వారా కానీ, ఆన్‌లైన్/పత్రాల సమర్పణ ద్వారా గానీ సరిచేసుకునే వెసులుబాటు కమిషన్ కల్పించింది.అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించడానికే ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నాము. ఓటర్లందరూ తమ వద్ద ఉన్న సరైన పత్రాలను సమర్పించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# న్యూ కౌంటిల్యాజ్ సెయింట్ ఆమెన్ హై స్కూల్ లో.

## కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కరీమాబాద్ ప్రాంతంలో గల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత ఆధ్వర్యంలో ప్రారంభించబడిన ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ కోడం శ్రీధర్ సభాధ్యక్షత వహించారు. కార్యక్రమంలో చిన్నారులు శ్రీకృష్ణ మరియు గోపిక వేషధారణలో పాఠశాలకు విచ్చేసి ఆహుతులను అలరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ శ్రీకృష్ణ మహాత్యం గురించి విద్యార్థులకు వివరించారు ప్రపంచంలోనే 64 కలలలో ప్రసిద్ధి పొందిన గొప్ప తాత్విక వేత్త శ్రీ కృష్ణ పరబ్రహ్మ అని అన్నారు.అనంతరం కరస్పాండెంట్ కోడం శ్రీధర్ మాట్లాడుతూ.విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణ అవతారంలోని మంచి ఔన్నత్యాన్ని స్వీకరించాలని సద్బుద్ధిని ప్రసాదించమని ఆ భగవంతున్ని కోరుకోవాలని హితవు చెప్పారు.ఈ సందర్భంగా తమ పిల్లలను శ్రీకృష్ణ మరియు గోపిక వేషధారణలో అందంగా అలంకరించి పంపించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సుమారుగా 600 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కృష్ణవేషధారణలో ఉన్న విద్యార్థులు ఉట్టి కొట్టి జన్మాష్టమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గోపిక వేషధారణలో ఉన్న పలువురు విద్యార్థినుల ద్వారా ఏర్పాటు చేసిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# దమ్ముంటే రాజీనామా చేసి పోటీ చేయాలి.

## కొండ సురేఖకు సవాల్ విసిరిన.

## మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ సారయ్య ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బసవరాజు సారయ్య మాట్లాడుతూ మంత్రి పదవి పోవడం కొండా సురేఖ వాళ్ళ స్వయంకృపాపరాధమే. మంత్రి పదవి ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నే తిట్టడం భావ్యం కాదు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు కొండా దంపతులవి. ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ వారిని బ్లాక్ మెయిల్ చేయడం కొండ వారికి వెన్నతో పెట్టిన విద్య. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. నేను కూడా ఇండిపెండెంట్గా పోటీ చేస్తా ఎవరి భవిష్యత్తు ఏంటో ప్రజలు నిర్ణయిస్తారు. కష్టం వచ్చినప్పుడే బీసీ నినాదం ఎత్తుకుంటారు ఒక్కరిని కూడా బీసీలను ఎదగనివ్వలేదు కొండ దంపతులు. రామసహాయం సురేందర్ రెడ్డి లాంటి సీనియర్లను విమర్శించడం వారి స్థాయికి తగదన్నారు,సొంత పార్టీ కార్యకర్తలపైనే కేసులు పెట్టించిన నీచ చరిత్ర కొండ సురేఖదని,వరంగల్ లో ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా వారు సపోర్ట్ చేయలేదు.కొండ సురేఖ గెలుపు కోసం పనిచేసిన వారిని పట్టించుకోని వారి బుద్ధి ఇక్కడ అందరికీ తెలుసని,కూడా చైర్మన్ పదవి గుండు సుధారాణికి ఇవ్వడం అధిష్టాన నిర్ణయాన్ని స్వాగతిస్తున్న. ఇంకా మరికొందరికి పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు పదవులు రావాల్సి ఉంది ఇప్పుడు అవి వస్తాయని బస్వరాజు సారయ్య అన్నారు.



# పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో ప్రథమ ర్యాంక్ హరికుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో 2024--25 విద్యా సంవత్సరానికి నిర్వహించిన పీహెచ్‌డీ సంస్కృత ప్రవేశ పరీక్షలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సంస్కృత అధ్యాపకులు వేదాంతం హరికుమార్ ప్రథమ ర్యాంక్ సాధించారు. ఈ ప్రతిభతో ఆయన 2024--25 పరిశోధన విద్యా సంవత్సరానికి 2026 సెప్టెంబర్ 2న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పరిశోధకుడిగా ప్రవేశం పొందారు.వేదాంతం హరికుమార్ 2013 నుంచి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సంస్కృత అధ్యాపకుడిగా సేవలందిస్తూ విద్యార్థులకు సంస్కృత భాష, సాహిత్యంపై బోధన అందిస్తున్నారు. అధ్యాపక వృత్తితో పాటు పరిశోధన పట్ల ఆసక్తిని కొనసాగిస్తూ పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో ప్రథమ ర్యాంక్ సాధించడం విశేషమని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు.పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో ప్రథమ ర్యాంక్ సాధించి ప్రతిష్టాత్మక ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పరిశోధనకు ప్రవేశం పొందిన వేదాంతం హరికుమార్‌ను కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు. ఆయన భవిష్యత్తులో సంస్కృత భాష, సాహిత్య రంగంలో మరింత విశిష్టమైన పరిశోధన చేసి కళాశాలకు, విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కూచిపూడి నృత్యం మన భారతీయ సంస్కృతికి చిరస్మరణీయ ప్రతీక.

## విశ్వశాంతి హైస్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు -- కూచిపూడి రంగప్రవేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాజీపేట పరిధిలోని రాంపేటలో ఉన్న విశ్వశాంతి హైస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూచిపూడి రంగప్రవేశం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సంపత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకుని భారతీయ సాంప్రదాయ కళల గొప్పతనాన్ని చాటి చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ డాక్టర్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనాల వెంకటరమణ , వరంగల్ జిల్లా బీజేపీ ఒబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కర్నే రవీందర్,సామాజికవేత్త మండల పరిసరాములు హాజరై విద్యార్థులను అభినందించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళలను పరిరక్షించడంలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు.కార్యక్రమంలో నృత్య గురువు కృష్ణదేవ్ శిష్యులు కుమారి అన్విత మరియు కుమారి ఆరాధ్య తమ కూచిపూడి నృత్య ప్రదర్శనలతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు.వారి ప్రతిభను కొనియాడుతూ ముఖ్య అతిథులు శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రపంచస్థాయి ఉత్తమ బోధన పద్ధతుల అధ్యయన కమిటీకి .

## రంగసాయిపేట వాసి డాక్టర్ బొమ్మర కుమారస్వామి ఎంపిక.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రపంచ స్థాయి ఉత్తమ బోధన పద్ధతులను అధ్యయనం చేయడం కోసం టీచర్స్ ఎక్స్పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషన్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లో భాగంగా విదేశాల పర్యటనకు వెళ్లే ఉపాధ్యాయుల జాబితాను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేశారు.రంగశాయిపేట నివాసి డాక్టర్ బొమ్మెర కుమారస్వామి ఇందులో ఎంపికయ్యారు. ఈ పర్యటనలో భాగంగా జపాన్ దేశంలోని అంతర్జాతీయ ఉత్తమ ప్రమాణాలు, ఉత్తమ బోధనా పద్ధతులను పరిశీలించనున్నారు. వీరు 5 సెప్టెంబర్ నుండి 12 సెప్టెంబర్ వరకు జపాన్ దేశంలో పర్యటించనున్నారు. ఆయన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఎంపీ యుపిఎస్ దౌలత్ నగర్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రపంచస్థాయి పర్యటనకు ఎంపికైన డాక్టర్ బొమ్మెర కుమారస్వామిని రంగశాయిపేట 43వ డివిజన్ నాయకులు శ్రీ సాయి నగర్ కాలనీ ప్రముఖులు, విద్యావేత్తలు తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా నేడు జపాన్ కు బయలుదేరి వెళుతున్న సందర్భంగా శుభాకాంక్షలు అంద చేశారు. దీనిలో 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, 43వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమురెల్లి, శ్రీ సాయి నగర్ కాలనీ పేస్ 2 అధ్యక్షులు బోల్లబోయిన మల్లికార్జున్, పేస్ 1 నాయకులు జనగాం మల్లికార్జున్, అనుమాండ్ల ప్రభాకర్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# పరకాల వ్యవసాయ మార్కెట్ కు .

## ఇంటిగ్రేటెడ్ కవర్ షెడ్, రైతు స్టార్చ్ నిర్మాణం కోసం 2 కోట్ల 18 లక్షల మంజూరు.

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి.

## సత్కరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పరకాల వ్యవసాయ మార్కెట్లో రైతులు పండించే ధాన్యం నిల్వ చేసే వాటిని వర్షాకాలంలో వర్షానికి తడవకుండా తెలంగాణ ప్రభుత్వం రైతులను రాజును చేయడమే లక్ష్యంగా మార్కెట్ నిర్మాణం మంజూరు కోసం పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలసారంగా వ్యవసాయ మార్కెట్ను అభివృద్ధి దిశలో కొనసాగించుటకు ఇంటిగ్రేటెడ్ కవర్ షెడ్ , రైతు స్టార్చ్ నిర్మాణం కోసం రెండు కోట్ల 18 లక్షల వ్యయంతో నిర్మించుటకు మంజూరు అయిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే ని కండువా కప్పి, షాలువతో సత్కరించిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మారపల్లి రవీందర్(బుజ్జన్న) డైరెక్టర్స్ బుడేమే రాజయ్య, గాదె విజయ్, ఎండి రంజాన్, బొమ్మకంటి రుద్రమ చంద్రమౌళి, పెండెల కుమార్ స్వామి వారిని ఘనంగా సన్మానించారు.



# అభినందనలు పొందుతున్న సింగరేణి సర్ప రక్షకులు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలో గురువారం రాత్రి కొండచిలువ కలకలం సృష్టించింది. స్థానికులు అందించిన సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ ఉద్యోగి శ్రీధర్ వెంటనే సింగరేణి స్నేక్ సొసైటీ సభ్యులు శ్రీనివాస్ కు సమాచారం అందించారు. శ్రీనివాస్ సహా ఇతర సభ్యులు సుమారు పదహారు కిలోలు ఉన్న కొండచిలువను పట్టుకొని అటవీప్రాంతంలో సురక్షితంగా విడిచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కొండచిలువలు విషపూరితమైనవి కావని అవి కాటు వేయడం కంటే, బలమైన శరీరంతో చుట్టుకుని బంధించి చంపుతాయని అన్నారు. వర్షాలకు పుట్టలు, వాగులు నిండిపోవడంతో ఆహారం కోసం వెతుక్కుంటూ గ్రామాలు, పట్టణాలలోని ఇళ్ల వద్దకు వస్తుంటాయని అన్నారు. పాములు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. సింగరేణి స్నేక్ సొసైటీ సభ్యుల సేవలను ప్రజలు కొనియాడారు..



# హింస మార్గాన్ని త్యజించి జీవన కళ వైపు...

### లొంగిపోయిన మావోయిస్టులకు కొత్త దిక్సూచి..
### మందమర్రిలో ఏడు గంటల పాటు మాజీ మావోయిస్టులు..
### కామాఖ్య అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు....
### ప్రయాణంలో మల్లోజుల వేణుగోపాల్ జీవిత భాగస్వామి తారక్క......

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా అంటే నిన్నటి వరకు హింసకు చిరునామాగా గుర్తింపు పొందింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రత్యేక దృష్టితో మహారాష్ట్రలో పెద్ద ఎత్తున మావోయిస్టుల లొంగుబాటుతో ఇప్పుడు శాంతి స్థాపన జరిగింది. సుదీర్ఘ చరిత్ర కలిగిన మావోయిస్టు ఉద్యమ నిర్మాణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదట కొన్ని గ్రూపులతో పీపుల్స్ వార్ ఏర్పడింది. పీపుల్స్ వార్ ప్రతినిధులు కొండపల్లి సీతారామయ్య, కే.జీ సత్యమూర్తి, మల్లోజుల కోటేశ్వర్ రావు, ముప్పల లక్ష్మణ్ రావు, పెద్ది శంకర్, గజ్జల గంగారం, మల్లోజుల వేణుగోపాల్ రావు సహా మరికొందరు మావోయిస్టులు కలిసి తమకు రక్షణ స్థావరంగా దండకారణ్యాన్ని ఎంచుకున్నారు. దండకారణ్య ప్రయాణంలో మొదట మహారాష్ట్ర గాడ్చిరోలి సిరించ నుండి తమ అడుగులు మొదలు పెట్టిన నేపథ్యం నుండి నేడు నక్సల్ ఫ్రీ భారత్ వరకు ఆరు దశాబ్దాల పాటు జరిగిన అనేక మావోయిస్టుల దాడులలో వందలాది మంది పోలీసులు సామాన్యులు చంపబడ్డారు. మావోయిస్టుల కంచుకోటగా ఛత్తీస్గఢ్, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, బెంగాల్ మొత్తంగా 126 జిల్లాలకు ఈ ఉద్యమం విస్తరించింది. ఈ ఉద్యమం కారణంగా జరిగిన దాడులతో కేవలం గడిచిన 26 సంవత్సరాల్లో సామాన్యులు, పోలీసులు, మావోయిస్టులు 12000 మందికి పైగా చంపబడినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వ వ్యవస్థలకు సమాంతరంగా నడిచిన ఉద్యమం కారణంగా మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నాటి ప్రభుత్వాల చూపుకు నోచుకోక, ప్రభుత్వ యంత్రాంగాలను అటు వైపు రాకుండా అడ్డుపడిన మావోయిస్టుల పరోక్ష కారణంగా కరువు, పేదరికం, ఆకలి అనారోగ్యంతో దేశ వ్యాప్తంగా చనిపోయిన వారి సంఖ్య ఇంకా అధికంగా ఉంటుందని చెప్పేవారు లేకపోలేదు. దేశ స్వాతంత్ర్యం కోసం అలాగే దేశ విభజన సమయంలో చనిపోయిన వారి సంఖ్య అగ్రగామిగా ఉండగా ఆ తర్వాత స్థానంలో దేశ అంతర్గత భద్రత సమస్యతో అంతర్జాతీయ స్థాయిలో నిన్న మొన్నటి దాకా దేశం అనేక సవాళ్లను, సమస్యలను ఎదుర్కొంది. ఇప్పుడు ఆ ప్రతి సమస్యకు పరిష్కారం, ప్రశ్నకు సమాధానం చెబుతున్నారు ప్రధాని మోదీ, హోమ్ మంత్రి అమిత్ షాలు.

**లొంగిపోయిన మావోయిస్టుల కోసం కొత్త దిక్సూచి..**

మహారాష్ట్ర ప్రభుత్వం ముందు లొంగిపోయిన మావోయిస్టులు ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తున్న పౌరులకు శాంతి, పునరావాసం, ఉపాధి, అభివృద్ధి అనే కొత్త ఉదయం ఉదయించిన తీరుకు గాడ్చిరోలి జిల్లా ఇప్పుడు అద్దం పడుతుంది. ప్రధాన స్రవంతిలోకి తిరిగి వచ్చిన సుమారు వంద మంది పునరావాస పౌరుల ప్రత్యేక బృందం గురువారం ఉదయం గాడ్చిరోలి నుండి బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమానికి బయలుదేరింది. లాయిడ్స్ మెటల్స్ అండ్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ, లాయిడ్స్ ఇన్ఫినిట్ ఫౌండేషన్ మరియు గడ్చిరోలి జిల్లా పోలీసుల సంయుక్త కృషితో ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో పాఠాలు నేర్చుకోవడం కోసం జీవన కళ వైపు వెళ్తున్న వాహనాలకు అధికారులు పచ్చజెండా ఊపారు. నాగపూర్ ఐ.జి.పి సందీప్ పాటిల్, గాడ్చిరొల్లి ఎస్పీ ఎం.రమేష్, లాయిడ్స్ మెటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ బి. ప్రభాకరన్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గోండ్వానా విశ్వవిద్యాలయంలో 'గ్రామ సభ కోఆర్డినేటర్'గా ఇటీవల నియమితులైన మాజీ మావోయిస్టు నాయకుడు, మాజీ 'గ్రామ సభ కోఆర్డినేటర్' మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను అలియాస్ భూపతి సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ బృందానికి అసిన్ రాజారామ్ అలియాస్ అనిల్





నాయకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా అసిన్ రాజారామ్ అలియాస్ అనిల్ మాట్లాడుతూ నిన్నటి వరకు అడివికి మాత్రమే పరిమితం అయిన తము లొంగిపోయిన తర్వాత ప్రభుత్వ ప్రత్యేక దృష్టితో తమలో ఆత్మవిశ్వాసం పెరిగిందని స్పష్టం చేశారు. మావోయిస్టులు లొంగిపోయిన తర్వాత వారి జీవితాల్లో గణనీయమైన మార్పు కనిపిస్తోందని, వారి జీవితాల్లో శాంతి, స్థిరత్వం కల్పించేందుకు, జీవన కళపై పాఠాలు నేర్పేందుకు పోలీస్ శాఖ, లాయిడ్స్ కంపెనీ కలిసి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం వలస వెళ్లిన ప్రజలు నేడు గడ్చిరోలిలో మంచి ఉద్యోగం, స్థిరత్వంతో జీవితం గడుపుతున్నట్లు తెలిపారు. 2005 నుండి 2026 మధ్య గడ్చిరోలికి చెందిన 800 మందికి పైగా పౌరులు హింస మార్గాన్ని విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలోకి వచ్చారని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం మరియు లాయిడ్స్ మెటల్స్ అండ్ ఎనర్జీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన బి. ప్రభాకరన్ సంయుక్త చొరవతో, పునరావాసం పొందిన వందలాది మంది పౌరులకు లాయిడ్స్ మెటల్స్‌లో శాశ్వత ఉద్యోగాలు కల్పించబడ్డాయిని ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పోలీస్ యంత్రాంగానికి, లాయిడ్స్ మెటల్స్ కంపెనీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**మందమర్రిలో ఏడు గంటల పాటు మాజీ మావోయిస్టులు..**

గాడ్చిరోలి నుండి బెంగుళూరుకు వెళ్తున్న మూడు ప్రత్యేక బస్సులలో ముందుగా మధ్యాహ్నం రెండు బస్సులు మందమర్రికి చేరుకున్నాయి. పట్టణంలోని కామాఖ్య అమ్మవారి ఆలయంలో పండితులు సతీష్ భవానీచే చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పండితులు సతీష్ భవానీ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మూడు గంటలకు పైగా విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ప్రసిద్ధి చెందుతున్న ఆలయ విశిష్టత గురించి తెలుసుకున్నారు. సాయంత్రం సమయంలో వచ్చిన మహిళా బృందం బస్సులో మల్లోజుల వేణుగోపాల్ రావు జీవిత భాగస్వామి తారక్క, హైదరాబాద్ కు చెందిన లీల సహా మహిళలు ఉన్నారు. మహారాష్ట్ర పోలీసులు సహా ఎన్.ఐ.ఎ పోలీసుల రక్షణలో వీరి ప్రయాణం సాగుతుండగా రాత్రి సమయంలో మందమర్రిలో భోజనాలు చేసి నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి గుండా బెంగుళూరు వెళ్ళిపోయారు.

# జుక్కల్ సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జుక్కల్ ఎక్స్ రోడ్ దాటి బిచ్కుంద సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్–1 డిపోకు చెందిన బస్సు నంబర్ యూ340030 (ఎక్స్‌ప్రెస్), సర్వీస్ నంబర్ దీజఖ3, హైదరాబాద్ నుంచి బిచ్కుంద వెళ్తుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో బిచ్కుంద సమీపంలో రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ప్రమాద ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎండీ, జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుతం పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో బస్సు డ్రైవర్ అంజనేయులు బస్సు కింద చిక్కుకుని మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బస్సులో మొత్తం 13 మంది ప్రయాణికులు ఉన్నారని, వారందరూ సురక్షితంగా బయటపడ్డప్పటికీ కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు. గాయపడిన ప్రయాణికులను అంబులెన్స్‌ల ద్వారా సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం, మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైన అన్ని వైద్య సహాయ చర్యలను తక్షణమే చేపట్టాలని సూచించారు. అలాగే, ఆర్ఎం నేతృత్వంలో అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని, బాధితులకు అవసరమైన అన్ని విధాలుగా అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పూర్తి వివరాలను తెలుసుకుని, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.



# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి డాక్టర్ బాలు ఎంపిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో శనివా రం రోజున నిర్వహించనున్న రాష్ట్రస్థా యి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి డాక్టర్ బాలు ఎంపిక కావడం జరిగింది. 2008 నుండి అధ్యాపకుడిగా పనిచేస్తూనే వేలాది మంది విద్యార్థులను సామాజిక సేవలో భాగ స్వాములుగా చేస్తూ, ఉత్తమ బోధన పద్ధతుల ను అవలంబించడమే కాకుండా అర్థశాస్త్రంలో డాక్టరేట్ ను సాధించడం, రక్తదాన సామాజిక సేవా కార్యక్రమాల్లో చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డు ఎంపికకు సహకరించిన కార్యక్రమ సమన్వయకర్త ఎంవిపి రమేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.




# సకాలంలో స్పందించి నలుగురి ప్రాణాలు కాపాడిన పోలీసులకు జిల్లా ఎస్పీ ప్రత్యేక ప్రశంసలు

### లింగంపేట, సదాశివనగర్ పెట్రోలింగ్, పిసిఆర్ సిబ్బంది సమయస్ఫూర్తి అభినందనీయం: జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పోలీసు యంత్రాంగం సకాలంలో స్పందించి, అప్రమత్తంగా వ్యవహరించడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులతో సహా తండ్రి ప్రాణాలు సురక్షితంగా కాపాడబడ్డా యి. కమ్మర్‌పల్లి నివాసి, ప్రస్తుతం లింగంపేటలో పాత ఇనుప సామాను వ్యాపారం చేసుకుంటున్న చిత్తారి రాజు, సెప్టెంబర్ 03 అర్ధరాత్రి సమయంలో మద్యం సేవించిన అనంతరం భార్యతో గొడవపడి, ఆవేశంలో తన ముగ్గురు పిల్లలను వెంటబెట్టుకుని "చనిపోతాను" అంటూ టాటా ఏస్ వాహనంలో ఇంటి నుంచి బయలుదేరాడు. ఈ విషయాన్ని గుర్తించిన లింగంపేట బ్లూకోట్స్ సిబ్బంది వెంటనే స్పందించి పోలీస్ కంట్రోల్ రూమ్ (PCR)కు సమాచారం అందించారు. PCR ద్వారా సదాశివనగర్ పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం చేరగానే ఏఎస్ఐ జగదీష్ వెంటనే అప్రమత్తమై ప్రధాన రహదారులపై గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో వేగంగా వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని గుర్తించి నిలిపివేసి పరిశీలించగా, అందులో రాజు తన ముగ్గురు పిల్లలతో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే లింగంపేట పెట్రోలింగ్ సిబ్బంది కూడా అక్కడికి చేరుకుని రాజుకు కౌన్సెలింగ్ ఇచ్చి, పిల్లలతో సహా అందరినీ క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించా రు. సమాచారం అందిన వెంటనే లింగంపేట బ్లూకోట్స్, పి సి ఆర్, సదాశివనగర్ పెట్రోలింగ్ సిబ్బంది సమన్వయంతో సకాలంలో స్పందించడం వల్ల నలుగురి ప్రాణాలకు ముప్పు తప్పింది. ఈ సందర్భంగా సిబ్బంది చూపిన చొరవ, అప్రమత్తత, బాధ్యతాయుతమైన విధినిర్వ హణను జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా



ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, "జీవితంలో ఎలాంటి క్లిష్ట పరిస్థితులు లేదా మానసిక ఒత్తిళ్లు ఎదురైనా ఆవేశంలో ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దు. ఏ సమస్యకైనా పరిష్కారం ఉంటుంది. కష్టకాలంలో కుటుంబ సభ్యులు, మిత్రులు లేదా పోలీసులను సంప్రదించి సహాయం పొందాలి. ప్రతి ఒక్కరి ప్రాణం ఎంతో విలువైనది. ప్రజల రక్షణ, భద్రతకే పోలీసులు తొలి ప్రాధాన్య త ఇస్తారు" అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు వెంటనే పోలీసులను సంప్రదించాలని, సమస్యలను ఆవేశంతో కాకుండా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని జిల్లా పోలీసులు సూచించారు. అత్యవసర సమయంలో లింగంపేట బ్లూకోట్స్, పోలీస్ కంట్రోల్ రూమ్, సదాశివనగర్ పెట్రోలింగ్ సిబ్బంది ప్రదర్శించిన అద్భుత సమన్వయం, సమ యస్ఫూర్తి, తక్షణ స్పందనను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని ఇస్కాన్ మందిర్ లో శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడతు ధర్మాన్ని రక్షించి, లోకకళ్యాణం కోసం శ్రీకృష్ణ భగవానుడు అందించిన బోధనలు ఎప్పటికీ ఆచరణీయమని పేర్కొన్నారు. పట్టణ ప్రజలందరికీ, చిన్నారులకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు వేసిన కృష్ణుడి, రాధమ్మ వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ శ్రీకృష్ణుడిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు వెంకట్ దాస్, కావేటి శ్రీనివాస్, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీకాంత్, నితిన్, నితీష్, పట్టణ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి - బుద్ధప్రకాష్ జ్యోతి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇంధన సరఫరా ఒప్పందం గల థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు సరఫరా చేయడానికి సింగరేణిలో రోజుకు 1.9 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా సీఎండీ డాక్టర్ బుద్ధప్రకా ష్ జ్యోతి, సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో శుక్రవారం బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధప్ర కాష్ జ్యోతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిం దని అన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును అందించాలంటూ కేంద్రం సమీక్షలు నిర్వహిస్తూ లక్ష్యాలను నిర్దేశిస్తుం దని అన్నారు. దేశ ఇంధన భద్రత రీత్యా తగినంత బొగ్గును అందిం చాల్సిన బాధ్యత ప్రభుత్వ బొగ్గు ఉత్పత్తి సంస్థల పైన ఉందని సింగరేణి కూడా శక్తి వంచన లేకుండా కృషిచేసి బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంచాలని అన్ని ఏరియాల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఆయన ఏరియాల వారీగా లక్ష్యాలు, సాధించిన ప్రగతిని సమీక్షించారు. ఆగస్టు చివరి నాటికి ఆర్థిక సంవత్సరంలో ఐదు నెలల కాలం పూర్తి కాగా సింగరేణి సంస్థ 253 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసిందని, అందులో 90 శాతం పైగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయ డం జరిగిందని వివరించారు. అన్ని ఏరి యాల జనరల్ మేనేజర్లకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు తగు ప్రణాళిక లు రూపొందించుకోవాలని సీఎండీ స్పష్టం చేశారు. నైనీ బొగ్గు గని నుండి సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి మొదటి రైల్వే రేకుతో బొగ్గు సరఫరా చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం పై దామరచర్ల లోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి మరొక రేకు ఇటీవల సరఫరా చేశామని అన్నారు. ఇకముందు కూడా రాష్ట్ర విద్యుత్ అవసరాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ నైనీ బ్లాక్ నుండి బొగ్గును రాష్ట్ర థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయటం జరుగుతుం దని వివరించారు. బొగ్గు ఉత్పత్తి, రవా




ణాతోపాటు ఓవర్ బర్డెన్ తొలగింపు పై కూడా ఛైర్మన్ సమీక్షించారు. ఆగస్టు నెలాఖరి వరకు ఆఫ్ లోడింగ్ ద్వారా 1,315 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించడం జరిగిందని, అయితే ఇచ్చిన లక్ష్యాలలో ఇది 95 శాతం మాత్రమే కనుక నూరు శాతం పైబడి ఓవర్ బర్డెన్ తొలగించడానికి ఆఫ్ లోడింగ్ ఏజెన్సీ లను సమాయుక్తం చేయాలని ఆదేశించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టిన ఈ సమయం ఉత్పత్తికి అనుకూలంగా ఉంది కనుక రోజువారీ లక్ష్యాలను దాటి బొగ్గు ఉత్పత్తి సాధించాలని, రైల్వే విభాగం వారితో సమన్వయం జరుపుతూ నూరు శాతం పైబడి బొగ్గు రవాణా సాధించాలన్నారు. రక్షణా ప్రమాణాలు పాటిస్తూ తగిన నాణ్యత గల బొగ్గును సరఫరా చేయడానికి పై అధికారుల నుండి కింది వరకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి సూర్యనారా యణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ గౌతమ్ పోట్రు, డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎమ్. తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి. వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్ టి.శ్రీనివాస్, కార్పోరేట్ జనరల్ మేనేజర్లు మరియు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ


**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో బహుముఖ ప్రజ్ఞాశాలి, హైదరాబాద్ మాజీ మేయర్,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,రచయిత కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు మరియు ప్రముఖులు మాట్లాడుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధికి మరియు సమాజ శ్రేయస్సుకు కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ చేసిన సేవలను స్మరించుకున్నారు.హైదరాబాద్ నగర మేయర్‌గా బాధ్యతలు నిర్వహించిన కాలంలో నగరాభివృద్ధికి, ప్రజారోగ్యానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.హైదరాబాద్ చరిత్ర మరియు సంస్కృతిపై ఆయన రాసిన 'పిక్టోరియల్ హైదరాబాద్' గ్రంథం నేటికీ నగర సమగ్ర చరిత్రకు అత్యుత్తమ ప్రామాణిక గ్రంథంగా నిలిచిందన్నారు. విద్య, సామాజిక చైతన్యం మరియు బహుజనుల హక్కుల కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ జయంతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్,బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, బట్టు విఠల్,పిట్ల శంకర్,రమేష్,రాంచంద్రం, బాలరాజు,నర్సింలు, స్వామి,నితీన్,రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దేవివిహార్ వీరాంజనేయ స్వామి ఆలయంలో అమ్మవారికి ఘనంగా కుంకుమార్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



దేవివిహార్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాస శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా ముగిశాయి. శ్రావణ మాసంలో శుక్రవారానికి ఉండే విశిష్టతను చాటుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. ఉదయం నుంచే ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ పవిత్ర దినాన అమ్మవారికి రుద్రాభిషేకం, విశేష ద్రవ్యాలతో అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం లోకకల్యాణం, సర్వజన సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ ప్రత్యేకంగా మహాలక్ష్మి పూజను పూజారులు భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన 108 మంది సుహాసినుల సామూహిక కుంకుమర్చన కనులపండువగా సాగింది. ముత్తైదువులను సాక్షాత్ లక్ష్మీదేవి స్వరూపాలుగా భావించి, అమ్మవారి నామస్మరణ మధ్య భక్తిభావంతో కుంకుమర్చన పూజా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పూజా అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# జెడ్డాలో ఘనంగా జిడబ్ల్యుఏసి 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: జెడ్డా, సౌదీ అరేబియా.**

గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం, హక్కులు, భద్రత మరియు అవగాహన కోసం పనిచేస్తున్న GWAC -- Guశ్రీట ఔశీతీఎవతీం ాూఖ్శతీవఅవం జవత్‌వతీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జెడ్డా, సౌదీ అరేబియాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో GWAC ప్రతినిధులు పాల్గొన్నారు. గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు, భద్రత, సంక్షేమం, విద్య మరియు భవిష్యత్ అవకాశాలపై సమావేశంలో చర్చించారు."అవగాహన ్ష ఐక్యత ్ష అభివృద్ధి" అనే లక్ష్యంతో GWAC గత పది సంవత్సరాలుగా గల్ఫ్ కార్మికుల్లో చైతన్యం తీసుకురావడానికి చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పనిచేయడం, అవసరమైన సమయంలో పరస్పరం సహకరించుకోవడం ద్వారా మరింత బలమైన కార్మిక సమాజాన్ని నిర్మించాలని సమావేశంలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా +ఔూజ 10వ ఆవిర్భావ దినోత్సవ కేక్‌ను కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు."మన అధికారం కోసం.. మన భవిష్యత్తు కోసం.. మన ఐక్యతే మన బలం" అనే సందేశంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.




# జుక్కల్ సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

## బస్సు డ్రైవర్ మృతి తీవ్రంగా కలిచివేసింది క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

జుక్కల్ ఎక్స్ రోడ్ దాటి బిచ్కుంద సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్-1 డిపోకు చెందిన బస స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని, బాధితులకు అవసరమైన అన్ని విధాలుగా అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పూర్తి వివరాలను తెలుసుకుని, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

# రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

## ఖర్గే ని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## కుల వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ పోరాడుతోంది

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పై కుల వివక్షకు పాల్పడిన ఘటనను ప్రశ్నించిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.నిజాంసాగర్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, దేశంలో కుల వివక్షకు, అంటరానితనానికి, మనిషిని మనిషిగా తక్కువ చేసి చూసే విధానాలకు స్థానం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని గంగా జలాలతో శుద్ధి చేశారంటూ వచ్చిన ఘటన తీవ్రంగా ఖండించదగినదని అన్నారు.ఖర్గే ఒక దళిత నాయకుడు కావడం వల్ల ఆయన పాల్గొన్న ప్రదేశాన్ని శుద్ధి చేయాల్సిన పరిస్థితి వచ్చిందని భావించడం అత్యంత దురదృష్టకరం. ఇది కేవలం ఖర్గే ని అవమానించడం కాదు.. రాజ్యాంగాన్ని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అవమానించడమే అని షబ్బీర్ అలీ అన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ పోరాటం చేస్తూనే ఉందని, భవిష్యత్తులో కూడా అదే స్ఫూర్తితో పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.కులం మనిషి పుట్టుకను నిర్ణయించవచ్చు కానీ అతని గౌరవాన్ని నిర్ణయించదు. ప్రతి భారతీయుడికి ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉంది. రాజ్యాంగం ఇచ్చిన సమానత్వాన్ని ఎవరూ కాలరాయలేరుఅని అన్నారు.ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గొంతును అక్రమ కేసులతో అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని షబ్బీర్ అలీ ఆరోపించారు.ప్రజల తరఫున ప్రశ్నించడం రాహుల్ గాంధీ హక్కు. ప్రశ్నించే గొంతును కేసులతో భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరింత బలంగా ప్రజల మధ్య నిలబడతారు. రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి" అని డిమాండ్ చేశారు.ఖర్గే ని అవమానించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.కేసీఆర్ ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలి -- షబ్బీర్ అలీ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. ప్రజల కోసం పనిచేయని నాయకుడికి ప్రతిపక్ష నాయకుడి పదవి ఎందుకు ప్రజల సమస్యలను పట్టించుకోని కేసీఆర్ వెంటనే ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామా చేయాలి" అని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు .కామారెడ్డి ప్రజలను కేసీఆర్ క్షమాపణ కోరాలని అన్నారు.కామారెడ్డి నుంచి పోటీ చేసిన కేసీఆర్.. ఈ ప్రాంత ప్రజలకు ఏం చేశారు వారి సమస్యల గురించి అసెంబ్లీలో ఏం మాట్లాడారు ప్రజలకు చెప్పాలి. వరదలు, భారీ వర్షాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయిన సమయంలో బాధితులను పరామర్శించడానికి కూడా కేసీఆర్ రాలేదు. కేటీఆర్ రాలేదు. బీఆర్ఎస్ నాయకత్వం ప్రజల పక్కన నిలబడలేదు" అని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీకి భారీగా నిధులు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, కామారెడ్డి ప్రజలకు కనీస సహాయం కూడా చేయలేదని ఆరోపించారు."బీఆర్ఎస్ ఖాతాలో వందల కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని చెబుతున్నారు. కామారెడ్డిలో పోటీ చేసిన కేసీఆర్ ఆ నిధుల నుంచి ఈ ప్రాంత ప్రజలకు ఎంత సహాయం చేశారు? ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? ప్రజలు దీనిపై సమాధానం కోరుతున్నారు" అని షబ్బీర్ అలీ ప్రశ్నించారు.వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం..తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని షబ్బీర్ అలీ అన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏమి చేసింది? కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో ఏమి చేసింది? ప్రజల ముందే చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. పదేళ్ల బీఆర్ఎస్ ప...

# బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి - బుద్ధప్రకాష్ జ్యోతి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**




పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇంధన సరఫరా ఒప్పందం గల థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు సరఫరా చేయడానికి సింగరేణిలో రోజుకు 1.9 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా సీఎండీ డాక్టర్ బుద్ధప్రకా ష్ జ్యోతి, సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో శుక్రవారం బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధప్ర కాష్ జ్యోతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిం దని అన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును అందించాలంటూ కేంద్రం సమీక్షలు నిర్వహిస్తూ లక్ష్యాలను నిర్దేశిస్తుందని అన్నారు. దేశ ఇంధన భద్రత రీత్యా తగినంత బొగ్గును అందిం చాల్సిన బాధ్యత ప్రభుత్వ బొగ్గు ఉత్పత్తి సంస్థల పైన ఉందని సింగరేణి కూడా శక్తి వంచన లేకుండా కృషిచేసి బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంచాలని అన్ని ఏరియాల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఆయన ఏరియాల వారీగా లక్ష్యాలు, సాధించిన ప్రగతిని సమీక్షించారు. ఆగస్టు చివరి నాటికి ఆర్థిక సంవత్సరంలో ఐదు నెలల కాలం పూర్తి కాగా సింగరేణి సంస్థ 253 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసిందని, అందులో 90 శాతం పైగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయ డం జరిగిందని వివరించారు. అన్ని ఏరి యాల జనరల్ మేనేజర్లకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు తగు ప్రణాళిక లు రూపొందించుకోవాలని సీఎండీ స్పష్టం చేశారు. నైనీ బొగ్గు గని నుండి సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి మొదటి రైల్వే రేకుతో బొగ్గు సరఫరా చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం పై దామరచర్ల లోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి మరొక రేకు ఇటీవల సరఫరా చేశామని అన్నారు. ఇకముందు కూడా రాష్ట్ర విద్యుత్ అవసరాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ నైనీ బ్లాక్ నుండి బొగ్గును రాష్ట్ర థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయటం జరుగుతుందని వివరించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాతోపాటు ఓవర్ బర్డెన్ తొలగింపు పై కూడా ఛైర్మన్ సమీక్షించారు. ఆగస్టు నెలాఖరి వరకు ఆఫ్ లోడింగ్ ద్వారా 1,315 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించడం జరిగిందని, అయితే ఇచ్చిన లక్ష్యాలలో ఇది 95 శాతం మాత్రమే కనుక నూరు శాతం పైబడి ఓవర్ బర్డెన్ తొలగించడానికి ఆఫ్ లోడింగ్ ఏజెన్సీ లను సమాయుక్తం చేయాలని ఆదేశించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టిన ఈ సమయం ఉత్పత్తికి అనుకూలంగా ఉంది కనుక రోజువారీ లక్ష్యాలను దాటి బొగ్గు ఉత్పత్తి సాధించాలని, రైల్వే విభాగం వారితో సమన్వయం జరుపుతూ నూరు శాతం పైబడి బొగ్గు రవాణా సాధించాలన్నారు. రక్షణా ప్రమాణాలు పాటిస్తూ తగిన నాణ్యత గల బొగ్గును సరఫరా చేయడానికి పై అధికారుల నుండి కింది వరకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి సూర్యనారా యణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ గౌతమ్ పోట్రు, డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎమ్. తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి. వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్ టి.శ్రీనివాస్, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు మరియు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ఇస్కాన్ శ్రీ శ్రీ రాధా గోవర్ధనధారి మందిరంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి

## ధర్మ పరిరక్షణ, దుష్ట శిక్షణ, సజ్జన రక్షణే శ్రీకృష్ణ అవతార ముఖ్య ఉద్దేశ్యం

**నీలగిరి వార్త**

ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ రాధా గోవర్ధనధారి మందిరంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి మహా మహోత్సవాన్ని శుక్రవారం రోజు న భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.
మెట్‌పల్లి--కోరుట్ల మధ్యలోని చౌలమద్ది శివారు, పెద్దాపూర్ గురుకుల స్కూల్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ రాధా గోవర్ధనధారి మందిరంలో వ్యవస్థపకులు నరహరి ప్రభుజీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరహరి ప్రభుజీ శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను తెలియజేస్తూ, భగవంతుడైన శ్రీకృష్ణుడు భూలోకంలో అవతరించిన దివ్య తిథిని శ్రీకృష్ణ జన్మాష్టమిగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకగా వెల్లడించారు.

**భగవద్గీత 4.7:**

"యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ ॥" "ఓ భారతా! ఎప్పుడెప్పుడు ధర్మానికి క్షీణత ఏర్పడి, అధర్మం ప్రబలుతుందో, అప్పుడు నేను స్వయంగా అవతరిస్తాను."**భగవద్గీత 4.8:**
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥



"సాధువులను రక్షించడానికి, దుష్టులను నాశనం చేయడానికి, ధర్మాన్ని పునః స్థాపించడానికి నేను యుగయుగాలలో అవతరిస్తాను."అంతేకాక, భగవద్గీత 4.9లో శ్రీకృష్ణుడు తన అవతార తత్త్వాన్ని మరింత స్పష్టంగా వివరిస్తూ
"జన్మ కర్మ చ మే దివ్యమేవం యో వేత్తి తత్త్వతః ।
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సో?ర్జున ॥"
"నా జన్మ, నా కర్మలు దివ్యమైనవని తత్త్వంగా తెలిసినవాడు ఈ శరీరాన్ని విడిచిన తరువాత మరల జన్మను పొందడు; నన్నే చేరుకుంటాడు."అందువల్ల శ్రీకృష్ణ జన్మాష్టమి కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా, ధర్మం, భక్తి, సత్యం, సత్ప్రవర్తన మరియు భగవంతుని పట్ల ప్రేమతో జీవించాలనే ఆధ్యాత్మిక సందేశాన్ని గుర్తుచేసే మహోత్సవం అని నిర్వాహకులు తెలిపారు. జన్మాష్టమి మహోత్సవ కార్యక్రమాలను ఎంతో ఘనంగ గురు హారతి ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ---శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కృష్ణ కథ, దివ్య ప్రవచనాలు, సాయంత్రం 7:00 గు. రాత్రి 9:00 గంటల నుంచి శ్రీకృష్ణ మహా అభిషేకం, హరినామ సంకీర్తనలు చేసి వచ్చిన వేలాది భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు.రాత్రి 12:00 గంటలకు శ్రీకృష్ణ జన్మ మహా హారతి జరిపి, హరినామ సంకీర్తనలు చేశారు. ఇట్టి వేడుకలకు భక్తులు, ఆధ్యాత్మిక సాధకులు, కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ శ్రీ రాధా గోవర్ధనధారి దివ్య దర్శనం చేసుకుని, హరినామ సంకీర్తనలో పాల్గొని, కృష్ణ కథను ఆలకించారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.